# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్ సంపుటి : 01, సంచిక : 202, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 02 - అక్టోబర్ - 2024


## మా సీక్రెట్ సర్వీస్ అధిపతే ఇజ్రాయెల్ గూఢచారిగా మారిపోయాడు



ఇజ్రాయెల్‌పై నిఘా కోసం ఏర్పాటుచేసిన ఓ ఇంటెలిజెన్స్ అధిపతే చివరికి తమను మోసం చేశాడని ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహముద్ అహ్మదిన్‌జాద్ వాపోయారు.

ఇజ్రాయెల్‌పై నిఘా కోసం ఏర్పాటుచేసిన ఓ ఇంటెలిజెన్స్ అధిపతే చివరికి తమను మోసం చేశాడని ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహముద్ అహ్మదిన్‌జాద్ వాపోయారు.అతడు తమ సమాచారం ఇజ్రాయెల్‌కు చేరవేసేవాడని ఆరోపించారు. మిగతా 2లో

## అమెరికా సరిహద్దుల్లోకి దూసుకొచ్చిన రష్యా ఫైటర్ జెట్



రష్యా యుద్ధ విమానం మరోసారి అమెరికా సరిహద్దుల్లో దుందుడుకుగా వ్యవహరించింది.

రష్యా యుద్ధ విమానం మరోసారి అమెరికా సరిహద్దుల్లో దుందుడుకుగా వ్యవహరించింది. దీనికి సంబంధించిన మిగతా 2లో

## ట్రంప్ అయినా సరే.. ఇక మాట్లాడుకోవటాల్లేవ్



దౌత్యం విషయంలో ఉత్తరకొరియా రూటు మార్చింది. ఇక నుంచి వ్యక్తిగత దౌత్యాలు నెరపకూడదని కిమ్ సర్కారు నిర్ణయించింది.

దౌత్యం విషయంలో ఉత్తరకొరియా రూటు మార్చింది. ఇక నుంచి వ్యక్తిగత దౌత్యాలు నెరపకూ డదని కిమ్ సర్కారు నిర్ణయించింది. మిగతా 2లో

## తిరుమల లడ్డూపై సమీక్ష చేసిన తర్వాతే సీఎం చంద్రబాబు మాట్లాడారు



తిరుమల లడ్డూపై చంద్రబాబు వ్యాఖ్యలపై పురందేశ్వరి స్పందన

అధికారులతో సమీక్ష తర్వాతే మాట్లాడి ఉంటారని వ్యాఖ్య

వారధి కార్యక్రమం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి అన్న పురందేశ్వరి

విజయవాడ: తిరుమల లడ్డూ వ్యవహారంలో సీఎం చంద్రబాబుకు వచ్చిన సమాచారంతో మిగతా 2లో

## రాయలసీమకు మహర్దశ పట్టబోతుంది

ఎక్కువమంది ఎంపీలను గెలిపించి మంచి పనిచేశారు

కర్నూలు జిల్లా పుచ్చకాయలమడ గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం

గ్రామసభలో మాట్లాడుతూ జగన్ పై విమర్శలు

చెయ్యరాని పాపాలు, చెయ్యరాని తప్పులు చేశాడని వ్యాఖ్యలు

ఇలాంటి వ్యక్తిని ఎక్కడా చూడలేదని వెల్లడి

4లోగా అందరి ఖాతాల్లో 'సాయం' జమ కావాల్సిందే



ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ (అక్టోబరు 1) కర్నూలు జిల్లా పుచ్చకాయలమడ గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసిందని మండిపడ్డారు. జగన్ వెళుతూ వెళుతూ ఖజానా ఖాళీ చేసి వెళ్లారని ఆరోపించారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు. కానీ ప్రజలు ఎన్నికల్లో ఎంతో చైతన్యంతో ఓట్లు వేసి కూటమికి విజయం అందించారని కొనియాడారు. కూటమి తరపున ఎక్కువమంది ఎంపీలను గెలిపించి మంచి పని చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పెన్షన్ రూ.4 వేలు చేశామని, ఇప్పుడు ఒకటో తేదీ నాడే అధికారులు మీ ఇంటికొచ్చి పెన్షన్లు ఇస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పెన్షన్ల పంపిణీని శాశ్వతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పుడు ఉద్యోగులకు నెలనెలా జీతాలు, పెన్షన్లు ఇస్తున్నామని, ఇక నుంచి జీతాల కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని చెప్పారు. అతడిని (జగన్) తాను పాబ్లో ఎస్కొబార్ తో పోల్చుతుంటానని, ఎస్కొబార్ పెద్ద స్మగ్లర్ అని, అమెరికాకు మత్తుపదార్థాలు స్మగ్లింగ్ చేసేవాడని వెల్లడించారు. ఎవరైనా ఎదురుతిరిగితే వివేకానందరెడ్డి మాదిరిగా ఎగిరిపోయేవాళ్లని వ్యాఖ్యానించారు. ఎస్కొబార్ ఇలాంటివి ఎన్నో చేసేవాడని, ఇతను (జగన్) కూడా ఎస్కొబార్ లాంటి వ్యక్తి అని చంద్రబాబు విమర్శించారు. తన జీవితంలో అనేకమంది రాజకీయనేతలను చూశాను కానీ, ఇలాంటి వ్యక్తిని మాత్రం ఎక్కడా చూడలేదని అన్నారు. సొంత బాబాయ్ నే లెక్కలోకి తీసుకోని వ్యక్తి... మిమ్మల్ని, నన్ను లెక్కలోకి తీసుకుంటాడా అని వ్యాఖ్యానించారు. ఇతను చెయ్యరాని పాపాలు చేశాడని, చెయ్యరాని తప్పులు చేశాడని చంద్రబాబు ఘాటుగా విమర్శించారు. అయితే ఆ పాపాలు ప్రజల పట్ల శాపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో రాయలసీమను అభివృద్ది చేయబోతున్నట్టు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.మంగళవారం కర్నూలు జిల్లాలోని పుచ్చకాయలమడలో నిర్వహించిన గ్రామసభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాయలసీమలో 7.5 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలిపారు. రాయలసీమలో సోలార్, విండ్ పవర్ ఉత్పత్తికి భారీ ఎత్తున కార్యచరణ సిద్దం చేస్తున్నామని, దీని ద్వారా రాయలసీమను దేశంలోనే 'గ్రీన్ ఎనర్జీ హబ్' గా మార్చబోతున్నట్టు ప్రకటించారు. అన్ని గ్రామాల్లో వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, దీనిద్వారా స్వంత ఊరిలో ఉండే ఉద్యోగం చేసుకోవచ్చు అన్నారు.కర్నూలు నుండి బళ్లారికి జాతీయ రహదారిని మిగతా 2లో

## నిరంకుశ పాలనకు ప్రతీక బుల్డోజర్

రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం బుల్డోజర్ నిరంకుశ పాలనకు ప్రతీకగా మారిందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు.

నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు

రాహుల్‌గాంధీకి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ



హైదరాబాద్: రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం బుల్డోజర్ నిరంకుశ పాలనకు ప్రతీకగా మారిందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో పౌర హక్కులను నిరంతరం ధిక్కరిస్తోందన్నారు. తెలంగాణలో బుల్డోజర్ పాలన ఆపాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గ్యాంధీకి హరీశ్‌రావు సోమవారం బహిరంగలేఖ రాశారు. రాష్ట్రంలో అధికార దుర్వినియోగంతో దుష్టపాలన నడుస్తోందని ఆ లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వం, న్యాయాన్ని బుల్డోజర్ కింద తొక్కి అణచివేస్తూ రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడుతుందని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్, హైడ్రా ప్రాజెక్టుల విషయంలో హైకోర్టు సోమవారం చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనంగా పేర్కొన్నారు.'హైడ్రా, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల పేరిట పేద, మధ్యతరగతి కుటుంబాలను రేవంత్ రోడ్డున పడేస్తున్నారు. ఏళ్లుగా అన్ని చట్టపరమైన పత్రాలతో నివసిస్తున్న వారి ఇళ్లను లక్ష్యంగా చేసుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ బుల్డోజర్ పాలన నడుపుతున్నారు.

## చంద్రబాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందే



- హిందూ సమాజానికి చంద్రబాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు మాజీ ఎంపీ మార్గాని భరత్.
- బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఈ రకంగా మాట్లాడితే పారదర్శకత ఏముంటుంది? అని ప్రశ్నించారు.
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ..'దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని సుప్రీంకోర్టు చెప్పింది.

తూర్పుగోదావరి: హిందూ సమాజానికి మిగతా 2లో

## వాంగ్‌చుక్ నిర్భందం ఆమోదయోగ్యం కాదు

- పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, ఆయన మద్దతుదారులను సింగు సరిహద్దుల్లో ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈనేపథ్యంలో ఆయన్ను నిర్భందించడం ఆమోదయోగ్యం కాదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు.
- ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.



## సీఎంఆర్ బియ్యం అక్రమాలపై భట్టి సీరియస్

ఖమ్మం జిల్లాలో సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీరియస్ అయ్యారు.

సీఎంఆర్ ధాన్యం వ్యవహారంలో అవకతవకలు చేసిన మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ జిల్లా కలెక్టర్ ను భట్టి ఆదేశించారు.

ఖమ్మం జిల్లాలో సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టడంపై



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీరియస్ అయ్యారు. సీఎంఆర్ ధాన్యం వ్యవహారంలో అవకతవకలు చేసిన మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ జిల్లా కలెక్టర్ ను భట్టి ఆదేశించారు.

## ట్రోలింగ్‌పై మంత్రి కొండా సురేఖ కంటతడి.. కేటీఆర్‌కు సీతక్క వార్నింగ్



మెదక్ పర్యటనలో మంత్రి కొండా సురేఖకు ఎదురైన అనుభవాన్ని సోషల్ మీడియాలో కొందరు ట్రోల్ చేస్తున్నారు

ఈ దండ వ్యవహారంపై నడుస్తున్న ట్రోలింగ్‌పై ఎంపీ రఘునందన్‌రావు తనకు క్షమాపణలు చెప్పారని కొండా రేఖ అన్నారు.

హైదరాబాద్,: మెదక్ పర్యటనలో మంత్రి కొండా సురేఖకు ఎదురైన అనుభవాన్ని సోషల్ మీడియాలో కొందరు ట్రోల్ చేస్తున్నారు. అయితే ఈ దండ వ్యవహారంపై నడుస్తున్న ట్రోలింగ్‌పై ఎంపీ రఘునందన్‌రావు తనకు క్షమాపణలు చెప్పారని కొండా రేఖ అన్నారు. అంతేకాదు.. సోషల్ మీడియాలో తనను ట్రోల్ చేస్తోంది బీఆర్‌ఎస్సేనని ఆమె మండిపడ్డారు. మిగతా 2లో

## బుల్డోజర్‌ను బొంద పెట్టండి

'మూసీ మే లూటో.. దిల్లీ మే బాంటో' కాంగ్రెస్ నినాదం

రాహుల్.. పిలిస్తే వస్తానన్నావ్? మూసీ బాధితులను కలవాలి

రైతు వ్యతిరేక పాలనలో దసరా.. దసరాగా లేదు

హైదరాబాద్ లో లక్షలాది మందికి ప్రభుత్వం నిద్ర లేకుండా చేస్తుందని ఆరోపించారు.

ఎవరు ఎప్పుడొచ్చి ఇళ్లను కూల్చుతారో తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఆవేదనలో ఉన్నారని తెలిపారు.



'మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాంటో' కాంగ్రెస్ నినాదమని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఇవాళ ఆయన అంబర్‌పేట నియోజకవర్గం లోని మూసీ రివర్ బెల్ట్ లో ఉన్న గోల్నాక డివిజన్ పరిధిలోని తులసి రామ్‌నగర్‌లో పర్యటించి అక్కడున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ లో లక్షలాది మందికి ప్రభుత్వం నిద్ర లేకుండా చేస్తుందని ఆరోపించారు. ఎవరు ఎప్పుడొచ్చి ఇళ్లను కూల్చుతారో తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఆవేదనలో ఉన్నారని తెలిపారు. 'మూసీ మే లూటో.. మిగతా 2లో

## పడవలు, లడ్డూ, నటి'.. కాదేదీ రాజకీయానికి అతీతం



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మరోసారి విమర్శలు గుప్పించారు.

'కాదేది రాజకీయానికి అతీతం' అంటూ సెటైరికల్ ట్వీట్ చేశారు.

"వరదలో పడవలు, లడ్డూ ప్రసాదం, ముంబయి నటి.. కాదేది రాజకీయానికి అతీతం!" అని అంబటి తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. మిగతా 2లో

# తిరుమల లడ్డూపై సమీక్ష చేసిన తర్వాతే సీఎం చంద్రబాబు మాట్లాడారు

ఆయన ప్రకటన చేశారని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. అధికారులతో సమీక్ష చేసుకున్న తర్వాతే తిరుమల లడ్డూ విషయంపై మాట్లాడి ఉంటారని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దగ్గుబాటి పురంధేశ్వరి పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి.. ఆయా సమస్యలపై అధికారుతో మాట్లాడారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ... సీఎంగా ఆయన అపచారం జరిగిన విషయాన్ని ప్రజలకు తెలియ చెప్పి ఉంటారని చెప్పారు. ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు ఎలా అమలవుతున్నాయనేది పరిగణలోకి కోర్టు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుని 'మీరు ఎందుకు అలా మాట్లాడారు అని కోర్టులకు అడిగే హక్కు ఉంటుందా అనేది అందరూ ఆలోచన చేయాలి. లడ్డూ విషయంలో న్యాయస్థానంలో కూడా విచారణ జరుగుతుంది. వివిధ సమస్యలపై ప్రజలు విజ్ఞాపన పత్రాలు అందిస్తున్నారని అన్నారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ చేసి మాట్లాడుతున్నాం. భూ సమస్యలు ఎక్కువుగా వస్తున్నందున.. ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపిస్తున్నాం. బదిలీలు, ఉపాధి అవకాశాలపై కూడా వినతి పత్రాలు ఇస్తున్నారు. ప్రైవేటు సంస్థలకు అయితే ఫోన్ చేసి చెబుతున్నాం. వారధి అనే కార్యక్రమం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగానే పని చేస్తుంది. ఈరోజు కూడా భూ వివాదాలు రాగానే... ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపిస్తున్నాం" అని దగ్గుబాటి పురంధేశ్వరి వెల్లడించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందనే ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగానే... ఆ విషయాన్ని ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పి ఉంటారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. అధికారులతో సమీక్ష చేసి, నిర్ధారించుకున్న తర్వాతే ఆయన మాట్లాడి ఉంటారని ఉంటారని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలు ఎలా అమలవుతున్నాయనేది కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని అన్నారు. మీరు ఎందుకు అలా మాట్లాడారు? అని ముఖ్యమంత్రిని అడిగే హక్కు కోర్టులకు ఉందా అనే విషయంపై అందరూ ఆలోచన చేయాలని చెప్పారు. విజయవాడలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో వారధి కార్యక్రమం జరిగింది.

## ట్రోలింగ్‌పై మంత్రి కొండా సురేఖ కంటతడి.. కేటీఆర్‌కు సీతక్క వార్నింగ్

సహచర మంత్రి కొండా సురేఖ మెడలో ఎంపీ నూలు దండ వేస్తే దాన్ని వక్రీకరించి దారుణంగా ప్రచారం చేస్తున్నారు."ఇంచార్జీ మినిస్టర్‌గా మెదక్ పర్యటనకు వెళ్లా. అక్కడి ఎంపీ రఘునందన్ చేనేత సమస్యలు నాకు చెప్పి.. గౌరవంగా చేనేత మాల నా మెడలో వేశారు. చేనేత మాల చేసేప్పుడు దాన్ని పరీక్షగా చూశాను. చేనేత వృత్తుల వారికి సంబంధించిన గౌరవప్రదమైన నూలు అది. కానీ, కొంతమంది పోగై నన్ను ట్రోల్ చేస్తున్నారు.అయినా కూడా చెప్పుకోలేని విధంగా ట్రోల్ చేస్తున్నారు. నాకు నిద్ర, తిండి లేకుండా చేస్తున్నారు. మానసికంగా నన్ను వేధిస్తున్నారు. నాకు మద్దతుగా కొందరు బీఆర్ఎస్ ఆఫీసుకు వెళ్తే వాళ్ళని కొట్టారు. అధికారం కోల్పోయి పిచ్చిపట్టి దుర్మార్గమైన ప్రచారాలు చేస్తున్నారు. డబ్బులు ఇచ్చి మరీ సోషల్ మీడియాలో ట్రోల్ చేయిస్తున్నారు. బీఆర్ఎస్ నేతల ఇళ్లలో ఆడవాళ్లపై ట్రోల్ చేస్తే ఎలా ఉంటుంది?. చేనేత కార్మికుల ఓట్లతో గెలిచి పద్మశాలి బిడ్డను ఇంత అవమానపరుస్తారా? అంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలే చేశారామె.రెండోసారి అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్‌లో భారీ మార్పులు వచ్చాయి. నాకు మంత్రి పదవి ఇవ్వాల్సి వస్తుందనే కేసీఆర్ మహిళకు మంత్రిపదవి ఇవ్వలేదు. బీఆర్ఎస్ నాయకులు డబ్బు మదంతో పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన మహిళలపై ఇలాంటి ట్రోలింగ్ చేస్తున్నారు."ఉన్నత వర్గం అనే బలుపు బీఆర్ఎస్‌కు ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన మహిళలపై ఇలాంటి ట్రోలింగ్ చేస్తున్నారు. పనులు కావాలంటే నా దగ్గరికి రండి అని గత పాలకులు ఇబ్బంది పెట్టారు. హరీష్ డీపీ పెట్టుకొని ట్రోల్ చేస్తున్నారు. కేటీఆర్ హరీశ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి. డిస్కో డాన్సులు నేర్పిందే మీ చెల్లి. అమెరికా సంస్కృతి తెచ్చి బతుకమ్మకు అంటించింది మీ చెల్లి. బతుకమ్మ సహజత్వాన్ని చెదగొట్టిందే మీ చెల్లి" అంటూ సురేఖ ఘాటైన వ్యాఖ్యలు చేశారు..ఈ విషయం తెలిసి.. రఘునందన్ ఫోన్ చేశారు. అక్కా.. క్షమించు కాళ్లు మొక్కుతా అన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా నన్ను అక్కా అని.. నా భర్తను బావా అని పిలుస్తారు.అలాంటిది మానసిక వేదనతో మా కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు.ఇకపై ట్రోలింగ్ చేస్తే ఊరుకునేది లేదు. ఏదో ఒకరోజు ప్రజలూ తిరగబడుతారు అని కొండా సురేఖ హెచ్చరించారు.

# వాంగ్‌చుక్ నిర్బంధం ఆమోదయోగ్యం కాదు

'పర్యావరణ, రాజ్యాంగ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌తో పాటు వందల మంది లద్దాఖీలను నిర్బంధించడం ఆమోదయోగ్యం కాదు. లద్దాఖ్ భవిష్యత్తు కోసం పోరాడుతున్న వృద్ధ పౌరులను దిల్లీ సరిహద్దుల్లో ఎందుకు నిర్బంధించారు? మోదీ రైతులపై పన్నిన చక్రవ్యూహం మాదిరిగానే ఇది విచ్ఛిన్నమవుతుంది. లద్దాఖ్ వాణిని మీరు వినవలసి ఉంది' అని ఆయన పేర్కొన్నారు.ఇక, సోనమ్ వాంగత్‌చుక్, ఆయన మద్దతుదారులను సోమవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు సైతం స్పష్టంచేశారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో సెక్షన్ 163 విధించినట్లు ప్రకటించారు.ఇదిలాఉండగా.. పోలీసులు తనను నిర్బంధించారని సోమన్ వాంగ్‌చుక్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'నన్ను, 150 మంది పాదయాత్రదారులను వెయ్యి మంది పోలీసు బలగాలు కలిసి నిర్బంధించారు. మాలో చాలా మంది వృద్ధులు, ఆర్మీ నుంచి రిటైర్డ్ అయిన వ్యక్తులు ఉన్నారు. మా భవిష్యత్తు ఏంటో తెలియదు. మేము బాపు సమాధి వద్ద శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో.. ప్రజాస్వామ్య మాత.. హే రామ్!' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు.సోనమ్ వాంగ్‌చుక్, ఇతర మద్దతుదారులు తమ డిమాండ్‌లను నెరవేర్చాలని గత నెల 1న లేహ్‌లో పాదయాత్ర ప్రారంభించారు. హిమాచల్ ప్రదేశ్‌కు వారి పాదయాత్ర చేరుకున్నాక వాంగ్‌చుక్ తమ పాదయాత్ర ఉద్దేశాన్ని వెల్లడించారు. ఐదేళ్ల క్రితం కేంద్రం తమకిచ్చిన వాగ్దానాన్ని గుర్తుచేసేందుకు ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. ఇక, వారి డిమాండ్‌లలో ప్రధానమైనది లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చడం. ఇది స్థానిక జనాభా, వారి భూమి, సాంస్కృతిక గుర్తింపును రక్షించేందుకు చట్టాన్ని రూపొందించే అధికారాన్ని ఇస్తుంది. ఇదిలాఉండగా.. 2019 ఆగస్టులో ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా కేంద్రం విభజించింది. అందులో లద్దాఖ్ కూడా ఒకటి.

## మా సీక్రెట్ సర్వీస్ అధిపతే ఇజ్రాయెల్ గూఢచారిగా మారిపోయాడు

టెహ్రాన్‌లో మొస్సాద్ సంస్థ ఏ స్థాయిలో వేళ్లూనుకుందో వెల్లడిస్తూ ఈవిషయాన్ని సీఎన్ఎన్ తుర్క్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈసందర్భంగా పలు ఆసక్తికర వాస్తవాలను అయన వెల్లడించారు.మొస్సాద్ విజయవంతంగా మా ఇంటెలిజెన్స్ యూనిట్స్‌ను తన వైపునకు తిప్పుకొందన్నారు. వీరిలో సీనియర్ అధికారులు కూడా ఉన్నట్లు చెప్పారు. దాదాపు 20 మంది ఇంటెలిజెన్స్ సిబ్బంది డబుల్ ఏజెంట్లుగా మారిపోయి ఇజ్రాయెల్‌కు అత్యంత కీలకమైన అణు రహస్యాలను చేరవేశారన్నారు. ఈ వ్యాఖ్యలతో ఇరాన్ భద్రత, నిఘా వ్యవస్థలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మా నిఘా సంస్థకు చెందిన ఓ అధిపతే ఇజ్రాయెల్ గూఢచారని 2021లో బయటపడిందన్నారు. ఇరాన్‌లో టెల్‌అవీవ్ అత్యంత కఠిన ఆపరేషన్లు నిర్వహించి తేలిగ్గా కీలక సమాచారం చేజిక్కించుకొంటుందని చెప్పారు. ఇటీవల కాలంలో మొస్సాద్ కార్యకలాపాలు మరింత పెరిగిపోయాయని చెప్పారు.

### 1,00,000 అణు రహస్యపత్రాల అపహరణ..

మొస్సాద్ ఓ ఆపరేషన్ చేసి దాదాపు 1,00,000 అణుపత్రాలను అపహరించింది. వాటిని ఇజ్రాయెల్ ప్రధాని 2018లో బహిర్గతం చేశారు. ఇరాన్ ఏవిధంగా సీక్రెట్‌గా అణు కార్యక్రమాలు నిర్వహిస్తోందో.. వాటిలో స్పష్టంగా ఉన్నాయి. టెహ్రాన్‌లోని రహస్య స్థావరంలోకి మొస్సాద్ ఏజెంట్లు చొరబడి వీటిని దక్కించుకొన్నారు. దాదాపు పాతిక మంది ఇందులో పాల్గొన్నట్లు సమాచారం. ఇరాన్ అణు లక్ష్యాలను ఇది తీవ్రంగా దెబ్బతీసింది.

## అమెరికా సరిహద్దుల్లోకి దూసుకొచ్చిన రష్యా ఫైటర్ జెట్

వీడియోను సైనిక అధికారులు విడుదల చేశారు.మాస్కో విమానాన్ని వెనక్కి పంపడానికి అమెరికా కూడా ఎఫ్-16 ఫైటర్‌జెట్‌ను రంగంలోకి దించాల్సి వచ్చింది.ఈ వీడియోలో రష్యాకు చెందిన ఫైటర్‌జెట్ అమెరికా విమానానికి కొన్ని అడుగుల దూరం వరకు వచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఘటన నార్తర్న్ అమెరికన్ ఏరోస్పేస్ కమాండ్ పరిధిలో సెప్టెంబర్ 23న జరిగినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో అలాస్కా ఎయిర్ డిఫెన్స్ జోన్‌లోకి తరచూ రష్యా విమానాలు చొచ్చుకొస్తున్నాయి. "రష్యాకు చెందిన సు-35 విమానం అసురక్షితంగా ప్రయాణించింది. ఇది ఏమాత్రం ప్రొఫెషనల్ ఎయిర్‌ఫోర్స్‌లా అనిపించలేదు" అని ఆ కమాండ్ అధిపతి జనరల్ గ్రెగరీ గ్యూలాంట్ పేర్కొన్నారు. ఈ అంశంపై రష్యా దౌత్య కార్యాలయానికి కూడా ఈ ఘటనపై సమాచారం పంపించారు.ఇటీవల ఎనిమిది రష్యా ఫైటర్ జెట్లు, నాలుగు యుద్ధ నౌకలు, రెండు జలాంతర్గాములు అమెరికా భూభాగం దిశగా దూసుకొచ్చాయి. ఈ బృందంలో రెండు సబ్‌మెరైన్లు ఒక ఫ్రిగేట్, ఒక టగ్‌బోట్ ఉన్నట్లు అమెరికా తీర భద్రత దళం నాడు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇవి సముద్ర సరిహద్దును దాటి 30 మైళ్ల లోపలికి వచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం అమెరికా ప్రాదేశిక జలాల పరిధికి వెలుపల ఉన్న యూఎస్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో ఇవి ప్రయాణిస్తున్నట్లు పేర్కొంది. అప్పట్లో ఇది చర్చనీయాంశంగా మారింది.

# ట్రంప్ అయినా సరే.. ఇక మాట్లాడుకోవటాల్లేవ్

ఈ విషయాన్ని ఆ దేశ దూత సాంగ్ కిమ్ న్యూయార్క్‌లోని ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో వెల్లడించారు. "అమెరికాలో ఎవరు అధికారంలోకి వచ్చినా అమెరికా ప్రభుత్వంతోనే డీల్ చేస్తాం. ఏ కార్యవర్గం అధికారంలోకి వచ్చినా డీపీఆర్‌కేతో వ్యవహారాలు జరపాల్సి ఉంటుంది. ఇది అమెరికాకు ఆలోచించిన దానికి పూర్తి భిన్నంగా ఉంటుంది" అని పేర్కొన్నారు.ఉత్తర కొరియా నుంచి అమెరికాకు పారిపోయిన ఓ మాజీ టాప్ దౌత్యవేత్త ఇటీవల మాట్లాడుతూ ట్రంప్ కార్యవర్గం అధికారంలోకి వస్తే చర్చలు జరపాలని కిమ్ సర్కారు భావిస్తోందన్నారు. బేరసారాలకు సరికొత్త దౌత్యనీతిపై ఆ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. హారిస్‌ను ఓడించి ట్రంప్‌ను అధికారంలోకి తీసుకొచ్చేలా ఉత్తరకొరియా అధికారులు వ్యూహరచన చేస్తున్నట్లు అంచనా వేశారు. అనంతరం ఆంక్షల తొలగింపు, ఉగ్రవాద దేశంగా ఉన్న ముద్రను తుడిపేసుకోవాలన్నది వారి లక్ష్యమని వెల్లడించారు.గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో ఉత్తరకొరియా విషయంలో పట్టువిడుపులతో వ్యవహరించారు. కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా.. మరికొన్నిసార్లు చూసీచూడనట్లు పోయారు.

# నిరంకుశ పాలనకు ప్రతీక బుల్డోజర్



బుల్డోజర్ విధానం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ క్రూరత్వానికి ప్రతిరూపంగా మారింది. అడుగడుగునా చట్టాలను తుంగలో తొక్కుతూ, సహజ న్యాయ సూత్రాలను కాలరాస్తూ మీ పార్టీ ముఖ్యమంత్రి పాలన కొనసాగుతోంది.ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, గుజరాత్, అస్సోం, మహారాష్ట్రలో పేదలు, మధ్య తరగతి ప్రజలపై బీజేపీ బుల్డోజర్లను ప్రయోగించిన రీతిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణలో అదే దారిలో నడుస్తోంది. బుల్డోజర్ కూల్చివేతలపై సుప్రీం ఆదేశాలు ఉన్నా సర్వేలు, సరైన విధానాలు అనుసరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై విరుచుకుపడుతోంది. రాజ్యాంగంలో పొందుపరిచిన సహజ న్యాయ సూత్రాలు, చట్టాలను గౌరవించే విధంగా మీ ముఖ్యమంత్రికి సలహా ఇచ్చి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి'అని రాహుల్‌కు రాసిన లేఖలో కోరారు.

### క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావా

ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనపై కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లుతూ వికృత రాజకీయాలకు తెరలేపిందని హరీశ్‌రావు ఒక ప్రకటనలో మండిపడ్డారు. ప్రభుత్వ వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారాన్ని ఆశ్రయిస్తోందన్నారు. తనకు గోల్కొండ కోట, చార్మినార్‌లోనూ వాటాలు ఉన్నాయనే రీతిలో కాంగ్రెస్ ప్రచారం చేస్తోందన్నారు. అబద్ధపు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. పశు వైద్య సంచార వాహన సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, 1962 అంబులెన్స్ సేవల సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు అందడం లేదన్నారు. మూగజీవాల వద్దకు పశు వైద్య సిబ్బంది వెళ్లి తక్షణ సేవలు అందించేందుకు కేసీఆర్ ప్రారంభించిన కార్యక్రమం దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందని చెప్పారు. వాహన డ్రైవర్, డాక్టర్, ఇతర సిబ్బందికి వేతనాలు అందక కుటుంబపోషణ భారంగా మారిందన్నారు.

# పడవలు, లడ్డూ, నటి'..కాదేదీ రాజకీయానికి అతీతం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మరోసారి విమర్శలు గుప్పించారు. 'కాదేది రాజకీయానికి అతీతం' అంటూ సెటైరికల్ ట్వీట్ చేశారు. "వరదలో పడవలు, లడ్డూ ప్రసాదం, ముంబయి నటి.. కాదేది రాజకీయానికి అతీతం!" అని అంబటి తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. భారీ వర్షాల కారణంగా పోటెత్తిన వరదల్లో ప్రకాశం బ్యారేజీ వద్దకు కొట్టుకువచ్చిన పడవలు, తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ కల్తీ వ్యవహారం, ముంబయి నటి కాదంబరీ అంశాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. వీటితో కూటమి నేతలు రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ సీనియర్ నేత సెటైర్లు వేశారు.తిరుమల శ్రీవారి లడ్డూ వివాదంలో ఏపీ సీఎం చంద్రబాబు వైఖరిని సుప్రీంకోర్టు తప్పుబట్టిన నేపథ్యంలో మాజీ మంత్రి అంబటి సెటైర్లు వేశారు. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌పై వ్యంగ్యంగా స్పందించారు. కాదేదీ రాజకీయానికి అతీతమని ట్విట్టర్ వేదికగా విమర్శించారు. వరదలో పడవ, లడ్డూ ప్రసాదం, ముంబై నటి.. కాదేదీ చంద్రబాబు రాజకీయానికి అతీతమని సెటైర్ వేశారు. లడ్డూ ప్రసాదం విషయంలో రాజకీయ ఆరోపణలు చేసి లడ్డూలా దొరికిపోయాడని ఎద్దేవా చేశారు.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న వార్తలు ఇటీవల దుమారం రేపాయి. ఏకంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబే స్వయంగా కల్తీ జరిగిందని ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు చంద్రబాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టింది. కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి తగిన ఆధారాలు తమకైతే కనిపించడంలేదన్న అత్యున్నత ధర్మాసనం.. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ఎలా ప్రకటన చేస్తారని చంద్రబాబును నిలదీసింది.

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసింది? అయినా, కల్తీ నెయ్యిని వాడకుండా పక్కనబెట్టామని టీటీడీ ఈవో చెప్పారు కదా! అలాంటప్పుడు, లడ్డూ తయారీలో ఆ నెయ్యిని వాడినట్లు ఎలా చెప్తారు? దీన్నిబట్టి కల్తీ నెయ్యిని లడ్డూలో వాడినట్టు ఆధారాలు లేవని అర్థమవుతున్నది. అలాంటప్పుడు లడ్డూ కల్తీ జరిగిందని ఎలా చెప్తారు? లడ్డూ కల్తీ జరిగిందనుకొందాం. అయితే, ఆ శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించారా? పంపితే, వాటి రిపోర్టులేవి? టెస్టుల కోసం గుజరాత్‌లోని ఎన్‌డీడీబీ ల్యాబ్‌కే నెయ్యిని ఎందుకు పంపాల్సి వచ్చింది? మైసూరు, ఘజియాబాద్‌లో కూడా ల్యాబ్‌లు ఉన్నాయి కదా. సెకండ్ ఒపీనియన్ కోసం అక్కడికి శాంపిల్స్ ఎందుకు పంపలేదు. (సీఎం చంద్రబాబును ఉద్దేశిస్తూ..) నెయ్యి కల్తీ జరిగినట్టు జూలైలో నివేదిక వచ్చిందంటున్నారు. మరి ఆ విషయాన్ని సెప్టెంబర్‌లో తీరిగ్గా ఎందుకు చెప్పాల్సి వచ్చింది? నెయ్యి కల్తీ అయ్యిందా? లేదా? ఆ నెయ్యిని లడ్డూకి వాడారా? లేదా? అని తేల్చేందుకే సిట్ ఏర్పాటు చేశారు. ఒకవైపు సిట్‌ను ఏర్పాటు చేసిన మీరు (సీఎం).. లడ్డూ తయారీలో జంతువుల కొవ్వుతో చేసిన కల్తీ నెయ్యిని గత ప్రభుత్వ హయాంలో వాడారంటూ మీడియా ముఖంగా తేల్చిచెప్పడమేంటి? అలాంటప్పుడు సిట్ దర్యాప్తు ఎందుకు? కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా మీడియా ముందుకు మీరు (సీఎం) వెళ్లాల్సిన అవసరమేంటి? ఇక్కడ మరో విషయం. ఒకవైపు లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారని సీఎం ప్రకటిస్తే, టీటీడీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) మాత్రం కల్తీగా తేలిన నెయ్యిని అసలు లడ్డూ తయారీలో వాడలేదంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఇది కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయం. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దు. కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా ఉంచండి. సీఎం తన వ్యాఖ్యలతో లక్షలాది మంది మనోభావాలను గాయపర్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అనే అనుమానాలు మాకు కలుగుతున్నాయి. ఈ లడ్డూ వివాదంపై కేంద్రం ఏర్పాటు చేసే స్వతంత్ర కమిటీ విచారణ జరిపితే బావుంటుందేమో? అని మాకు అనిపిస్తున్నది.

# చంద్రబాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందే



చంద్రబాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు మాజీ ఎంపీ మార్గాని భరత్. బాధ్యతా యుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఈ రకంగా మాట్లాడితే పారదర్శకత ఏముంటుంది? అని ప్రశ్నించారు.వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ..'దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని సుప్రీంకోర్టు చెప్పింది. వైఎస్ జగన్ ఏయే అంశాల గురించి మాట్లాడారో అవే అంశాలను సుప్రీంకోర్టు ప్రస్తావించింది. చివరకు సత్యమే గెలుస్తుంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఈ రకంగా మాట్లాడితే పారదర్శకత ఏముంటుంది. హిందూ సమాజానికి చంద్రబాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. పోలవరానికి సంబంధించి ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కమిటీ పూర్తి వివరాలు పీపీఏ, సీడబ్ల్యూసీకి నివేదిక అందించింది. నూతన డయాఫ్రం వాల్ నిర్మించాలి. డయాఫ్రం వాల్ చిన్నాభిన్నం అయిపోవడానికి చంద్రబాబు కారణం కాదా?. నదిని డైవర్ట్ చేయడానికి మొదట అప్రోచ్ ఛానల్ కట్టాలి స్పిల్ వే, స్పిల్ ఛానల్, కాఫర్ డ్యాములు పూర్తి చేయాలి. 2016 డిసెంబర్‌లో డయాఫ్రం వాల్ ప్రారంభించారు. 2018 నాటికి కాఫర్ డ్యామ్ పూర్తయింది. ఈసీఆర్ఎఫ్ కింద ఉన్న ఫౌండేషన్ అయిన డయాఫ్రం వాల్‌కు రక్షణ లేకపోవడంతో దెబ్బతింది. ఏ రకమైన రక్షణ లేకపోవడం వల్ల కాఫర్ డ్యాం నిర్మాణం దెబ్బ తిందని కమిటీ తేల్చింది. దీనంతటికీ కారణం చంద్రబాబు కాదా?. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్టు కనిపించకపోతే, యథావిధిగా ఈసీఆర్ఎఫ్ పూర్తి చేసేస్తే భవిష్యత్తులో ఎటువంటి అనర్థం జరిగేది. కాఫర్ డ్యాంలు కట్టకుండా డయాఫ్రం వాల్ ఎందుకు కట్టారు?. కాంక్రీట్ పనులు పూర్తి చేస్తే కమిషన్ డబ్బులు వస్తాయని ఆశించి చంద్రబాబు ముందు ఈ పనులు చేపట్టారు. కాపర్ డ్యామ్ కింద 40 మీటర్ల మేర జెట్ గ్రౌటింగ్ జరగాలి. చంద్రబాబును పోలవరం ద్రోహి అని పిలవాలి. పోలవరానికి చేటు చేసిన వ్యక్తిని తెలుగు ప్రజల ద్రోహి అని ఎందుకు అనకూడదు?. రాష్ట్రానికి ఇంత అనర్థం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యాడు. పోలవరానికి సంబంధించి చంద్రబాబు చేయని తప్పంటూ లేదు అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# సీఎంఆర్ బియ్యం అక్రమాలపై భట్టి సీరియస్

ధాన్యం పక్కదారి పట్టిన వ్యవహారంలో సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లాలో వంద కోట్ల మేరకు సీఎంఆర్ ధాన్యంలో అవకతవకలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. మిల్లులకు ఇచ్చిన ధాన్యం ప్రభుత్వ, ప్రజల ఆస్తి అని గుర్తు చేశారు. సీఎంఆర్ అవకతవకలకు ఎవ్వరు పాల్పడినా సహించేది లేదన్నారు. అక్రమాలకు కారకులైన వారు ఎంతటి వారు అయినా కఠినంగా శిక్షిస్తామన్నారు. బాధ్యులైన మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని భట్టి ఆదేశించారు. బియ్యం ఇవ్వని మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ధాన్యం సేకరణ.. మిల్లులకు తరలింపు వ్యవహారంలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేలుస్తామన్నారు.ఖమ్మం జిల్లాలో మిల్లుల నుంచి ప్రభుత్వానికి రావలసిన బియ్యంను వెంటనే రాబడుతామన్నారు. ఖమ్మం జిల్లా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఏళ్లుగా పెండింగ్ లో ఉంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సీఎంఆర్ కింద ప్రభుత్వం మిల్లర్లకు అప్పగిస్తుంది. ఆ ధాన్యాన్ని మిల్లర్లు మర ఆడించి తిరిగి ప్రభుత్వానికి బియ్యంగా అప్పజెప్పాలి. అయితే కొన్ని సీజన్లుగా మిల్లర్లు సీఎంఆర్ అప్పగించకుండా పక్కదారి పట్టించినట్టు ఆరోపణలు ఉన్నాయి. గతేడాది వానాకాలంలో ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకున్న మిల్లర్లు, బియ్యం తిరిగి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. ఇటీవల జిల్లాలో సివిల్ సప్లైస్ టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో మిల్లర్ల అక్రమదందాలు వెలుగుచూడటంతో ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది.

# బుల్డోజర్‌ను బొంద పెట్టండి

దిల్లీ మే బాంటో' అన్నట్లుగా కాంగ్రెస్ నినాదం ఉందని ఎద్దేవా చేశారు.గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో బీఆర్ఎస్ కు ఓట్లు వేసిన వారిపై సీఎం రేవంత్‌రెడ్డి పగబట్టారని ఫైర్ అయ్యారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో సర్కార్ మూసీ ప్రక్షాళణ చేపడుతోందని అన్నారు. మరోవైపు మూసీ పరివాహక ప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఇక నుంచి ఎవరింటికైనా.. బుల్డోజర్ వస్తే కంచెలు అడ్డుపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లను కడతామని చెప్పిన ప్రభుత్వం.. ఏకంగా ఇళ్లనే కూల్చేస్తుందని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణలో ప్రజలు, యువత, చిన్నారులు ఎప్పుడు పిలిచిన వస్తానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో మాట్లాడారు. తాను సోనియాగాంధీ సైతం తెలంగాణ ప్రజల వెంట ఉన్నామని అన్నారు.తుక్కుగూడలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన వీడియోను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ప్రశ్నించారు.'ప్రియమైన రాహుల్ గాంధీ, మీ సీఎం బుల్డోజర్ రాజకీయాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల గళం మీకు వినిపిస్తుందా? యువత, ప్రజలు, చిన్నారి పిలిచిన వస్తానని మీరు వాగ్దానం చేశారు. కాంగ్రెస్ న్యాయ పత్ర విడుదలలో తుక్కుగూడ నుంచి మీ వీడియో ఉంది. మీ మాట మీద నిలబడండి, వాస్తవాన్ని మీరే చూసుకోండి, మూసీ ప్రాజెక్టు బాధిత ప్రజలను కలవండి' అని కేటీఆర్ రాహుల్‌గాంధీకి ఎక్స్‌లో సూచనలు చేశారు. కాగా, దీనికి సంబంధించిన వీడియో తాజాగా వైరల్‌గా మారింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం మూడు విడతల్లో రైతు రుణమాఫీ నిధులను వారి అకౌంట్లలో జమ చేసింది. అయితే, కొందరికి రేషన్ కార్డు లేకపోవడం, ఆధార్, బ్యాంక్ అకౌంట్లలో ఉన్న పేర్లలో తప్పులు దొర్లడంతో మొత్తం 5 లక్షల మంది అర్హులైన రైతులకు రుణమాఫీ కాలేదు.వారందరి జాబితాను అధికారులు కూడా సిద్ధం చేశారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందగానే రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ నిధులను జమ చేస్తామని సంబంధిత అధికారులు వెల్లడించారు. మరోవైపు రబీ సీజన్ వచ్చి పంటకోతలు మొదలైనా పెట్టుబడి సాయం ఇప్పటి వరకు అందకపోడంతో రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలోనే రైతుల సమస్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'ఢిల్లీకి చక్కర్లు కొడుతున్న సీఎం కు తెలంగాణ గల్లీల్లో తిరిగి చూసే ఓపిక లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది రైతన్నలు రూ.2 లక్షల రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. మరో 67 లక్షల మందికి పైగా రైతన్నలు రైతుబంధు కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంతో 43 లక్షల మంది పత్తి రైతులు దళారుల చేతిలో దగాపడి అల్లాడుతున్నారని ఆరోపించారు. రైతు వ్యతిరేక పాలనతో ప్రజలకు దసరా.. దసరాలా లేదు' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.పేదలు దసరా పండగ సంతోషంగా జరుపుకోలేని దుస్థితికి సీఎం రేవంత్‌రెడ్డి తీసుకొచ్చాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మంగళవారం (అక్టోబ ర్1)అంబర్‌పేట గోల్నాకలోని తులసీ రాంనగర్‌లో పర్యటించిన కేటీఆర్ మూసీ కూల్చివేతల బాధితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'పది నెలలు అయ్యింది రేవంత్ రెడ్డి వచ్చి. హైదరాబాద్ లో ఒక్క ఓటు కూడా రాలేదని మీ బతుకులు ఆగం చేశాడు. పెన్షన్లు రూ.4వేలు చేస్తా అన్నాడు. ఆరు గ్యారెంటీలు ఇస్తా అన్నాడు. ఏమీ ఇవ్వలేదు. తులం బంగారం అన్నాడు. తులం బంగారం కాదు కాగా ఇనుము కూడా రాలేదు.మూసీలో దోచుకో, ఢిల్లీలో పంచి పెట్టు అన్నట్టుగా కొత్త దుకాణం తెరిచాడు. ఇక్కడ 38 ఇళ్లకు రంగులు వేసాడట. ఏ ఇంటికి కష్టం వచ్చినా పక్కింటి వాళ్ళు అడ్డుకోవాలి. బుల్డోజర్‌ను బొంద పెట్టాలి. ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు.ఇందిరమ్మ చెప్పిందా? సోనియమ్మ చెప్పిందా ఇల్లు కూల్చాలని. పేదల ఇల్లు ఎవరికి దోచి పెట్టడానికి కూలుస్తున్నారు. గంగా నది ప్రక్షాళన కోసం 2400 కిలోమీటర్లు ఉన్న ప్రాజెక్ట్ రూ. 20 వేల కోట్లతో కేంద్రం చేపట్టిం. కానీ మూసి నదికి లక్షా 50 వేల కోట్లతో శుద్ధి చేస్తానన్న పేరుతో దోచుకోవడానికి రేవంత్‌రెడ్డి చూస్తున్నాడు'అని కేటీఆర్ మండిపడ్డారు.

# రాయలసీమకు మహర్దశ పట్టబోతుంది

తీసుకు వచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామన్న చంద్రబాబు, కర్నూల్ లో ఏపీ హైకోర్ట్ ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఓర్వకల్లును ఇండస్ట్రీయల్ కారిడార్ మార్చడం ద్వారా వేల కోట్ల విలువైన పరిశ్రమలు రాష్ట్రానికి రాబోతున్నాయని, దాని ద్వారా స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగావకాలు వస్తాయని తెలియ జేశారు. గత వైసీపీ ప్రభుత్వం వెళ్తూ వెళ్తూ ఖజానా ఖాళీ చేసి వెళ్ళిందని, అయినప్పటికీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్ళే కార్యచరణలో కూటమి ప్రభుత్వం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు.వరద బాధితుల ఖాతాల్లో ఆర్థికసాయం జమకు సంబంధించిన సాంకేతిక సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారం నాటికి అందరికీ పరిహారం పంపిణీ పూర్తి కావాలని స్పష్టంచేశారు. నష్టపోయిన వారిలో ఏ ఒక్కరూ అసంతృప్తితో ఉండటానికి వీల్లేదన్నారు. భారీవర్షాలు, వరదల్లో నష్టపోయిన వారికి ప్రభుత్వం నగదు విడుదల చేసినా.. సాంకేతిక సమస్యలతో 22,185 మంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాలేదు. సాయం పంపిణీలో సమస్యలు, బాధితుల ఫిర్యాదులపై సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు.'రూ.602 కోట్ల పరిహారం పంపిణీకి సంబంధించి... లబ్ధిదారుల ఖాతాల్లో రూ.588.59 కోట్లు జమయ్యాయి. 97% మంది ఖాతాల్లోకి నగదు చేరింది' అని అధికారులు సీఎంకు వివరించారు. 'ఖాతా వాడకంలో లేకపోవడం, ఆధార్ అనుసంధానం కాకపోవడం, కొన్ని ఖాతాలు క్లోజ్ కావడం, ఎకౌంట్ నంబరు తప్పుగా నమోదు కావడం, వివరాలు సరిగా లేకపోవడం తదితర సాంకేతిక సమస్యల కారణంగా 22,185 మంది ఖాతాల్లో సాయం జమ కాలేదు. బ్యాంకుకు వెళ్లి కేవైసీని పరిశీలించుకోవాలని వారికి సూచించాం. రెండు, మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుంది' అని తెలిపారు. ఇప్పటికీ కొంతమంది పరిహారం కోసం దరఖాస్తు చేస్తున్నారని.. వాటిని పరిశీలించి అర్హులైన వారికి సాయం అందిస్తున్నామని సీఎంకు అధికారులు తెలిపారు. ఖాతాల్లో డబ్బు పడని వారు.. సచివాలయ సిబ్బందిని సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించామన్నారు. దెబ్బతిన్న వాహనాలకు బీమా చెల్లింపు, రుణాల రీషెడ్యూల్, అర్బన్ కంపెనీ ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతులు తదితర అంశాలపైనా సీఎంకు వివరించారు. మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఏపీలో భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన ప్రజలకు అందిన పరిహారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సోమవారం సమీక్ష చేశారు. ఇప్పటి వరకు అందిన సాయం, లబ్ధిదారుల సమస్యలు, ఫిర్యాదులపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అందించాల్సిన రూ.602 కోట్ల పరిహారం పంపిణీకి గాను రూ.588.59 కోట్లు లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రైతులకు పంట నష్టపరిహారం కింద జరిపే చెల్లింపులు రూ.301 కోట్లు కాగా...మిగిలిన మొత్తం ఇళ్లు, షాపులు మునిగి ఆస్తులు నష్టపోయిన వారికి పరిహారంగా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం బాధితుల అకౌంట్లకు నగదు డీబీటీ పద్ధతిలో అందించగా...అందులో 97 శాతం మంది లబ్ధిదారుల అకౌంట్లకు పరిహారం జమ అయిందని అధికారులు వివరించారు. అయితే 22,185 మంది లబ్ధిదారులకు సంబంధించి బ్యాంక్ అకౌంట్ల లోపాలు, సాంకేతిక సమస్యల కారణంగా నగదు జమ అవ్వలేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. సాంకేతిక సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికీ పరిహారం అందజేయాలని...ఏ ఒక్కరూ అసంతృప్తితో ఉండడానికి వీల్లేదని అధికారులను సిఎం ఆదేశించారు. అర్హులెవరికీ సాయం అందకుండా ఉండేందుకు అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ఇప్పటికీ కొంత మంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని...వాటిని పరిశీలించి అర్హత ఉంటే ప్రభుత్వం నుండి సాయం అందజేస్తున్నామని అధికారులు తెలిపారు. అర్హులుగా ఎంపికై ఎవరికైతే డబ్బులు వారి అకౌంట్లలో పడలేదో...వారు సచివాలయ సిబ్బంది ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని కోరుతున్నామని అధికారులు తెలిపారు. వచ్చే శుక్రవారం నాటికి సాంకేతిక సమస్యలు అన్నీ పరిష్కరించి పూర్తి స్థాయిలో పరిహారం పంపిణీ పూర్తి చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. వాహనాలకు బీమా చెల్లింపు, రుణాల రీషెడ్యూల్, అర్బన్ కంపెనీ ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ వంటి అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సమీక్షలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగొండ విద్యార్థుల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సందర్శన



రేగొండ, (శుభోదయం న్యూస్) : రేగొండ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులు క్షేత్ర పర్యటనల భాగంగా రేగొండ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు పి రాధాకృష్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమ బిందు



ఆసుపత్రి పనితీరును, సౌకర్యాలను విద్యార్థులకు వివరించారు.ఇన్ వార్డ్, లేబర్ రూమ్, ఫార్మసీ, లాబరేటరీ, వ్యాక్సినేషన్ స్టోరేజ్, మొదలగు విభాగాలను విద్యార్థులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. తదుపరి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ హిమబిందు ఓపికగా, వివరంగా సమాధానాలు ఇచ్చారు. సీజనల్ వ్యాధుల గురించి వాటి నివారణ చర్యలు, ఇంద్రధనస్సు కార్యక్రమం గురించి వివరించారు. దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు, నివారణ చర్యల గురించి వివరించారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఓటు ప్రక్రియ ప్రారంభం.. తాసిల్దార్ శ్వేతా రావు



రేగొండ, (శుభోదయం న్యూస్) : వరంగల్, ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ టీచర్స్ పదవి కాలం మార్చి 29న ముగుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా (భూపాలపల్లి) 108 నియోజకవర్గంలోనీ మండలాలకు చెందిన అర్హులైన ఉపాధ్యాయులు ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యాయని తాసిల్దార్ శ్వేతారావు పేర్కొన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ పదవి కాలం మార్చి 29న ముగిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశం మేరకు సెప్టెంబర్ (30) సోమవారం నుంచి అర్హులైన టీచర్లు నవంబర్ 6 వరకు తమ ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మార్వో శ్వేత రావు సూచించారు.టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల్లో తమ ఓటును కలిగి ఉండేందుకు అర్హులైన టీచర్స్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎలక్షన్ -కమిషన్ ఆదేశంతో భూపాలపల్లి జిల్లాలోని 108 పరిధి మండలాలోని ఉపాధ్యాయులు నవంబర్ 6 వరకు తమ ఓటు నమోదు కోసం అవకాశాలు ఉన్న నేపథ్యంలో అర్హులైన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలను ఎమ్మార్వో శ్వేత రావు ఒక ప్రకటనలో కోరారు.

## దూర విద్యలో అడ్మిషన్లకు 15 వరకు పొడిగింపు






గోదావరిఖని టౌన్: అక్టోబర్01, (శుభోదయం న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రంలో డిగ్రీ, పీజీ చేయడానికి అక్టోబర్ 15వ తేదీ వరకు అడ్మిషన్లకు పొడిగించామని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ చేరడానికి ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు అర్హులని, పీజీ కోర్సులు చేయడానికి డిగ్రీ పాసైన వారికి కోర్సులు చేయడానికి అవకాశం కలదని తెలిపారు. దూర ప్రాంతాల వారు కూడా ఆన్లైన్లో అప్లై, చేసుకోవడానికి అవకాశం కలదని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని డైరెక్టర్ ప్రొఫెసర్ సూచించారు. ఇతర వివరాలకు 8341385000 నంబర్ లో సంప్రదించాలని ఆయన కోరారు. అలాగే మంచిర్యాల,జైపూర్, ఉట్నూర్, చెన్నూర్, లక్షట్ పేట్, భూపాల్ పల్లి వారు కూడా అడ్మిషన్లకు అవకాశం ఉందని తెలిపారు.


## ప్రపంచ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్ అధ్యక్షులు పిటి స్వామిని సన్మానించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్



రామగుండం: (శుభోదయం న్యూస్) : ప్రపంచ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని వయోవృద్ధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్ లతోపాటు జిల్లా వృద్ధుల కమిటీ సభ్యులు పిటి స్వామి, జీవన్ రాజు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ప్రముఖ సీనియర్ సిటిజన్ సన్మానించడం జరిగింది. అందులో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు పిటి స్వామి తో పాటు జాక సత్యనారాయణ, నల్ల ఆగమ రెడ్డి, కరివేద సత్యనారాయణ రెడ్డి, లక్కిడి మాధవరెడ్డి గార్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు గంట సత్తయ్య, రామచంద్రరావు, బట్టల వెంకటయ్య, కే రఘుపతి రెడ్డి, జైహింద్, పుప్పాల గీత దేవి మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రస్తుత పరిస్థితుల్లో శాంతి సామూహిక బాధ్యతగా మారిపోయింది





హైదరాబాద్, (శుభోదయం న్యూస్): మన మహాత్మా గాంధి, ప్రపంచ దేశాలకి శాంతి చిహ్నం లాంటివారు. మన గాంధీ తరువాతే నెల్సన్ మండేలా గాని, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ గాని, మలాలా యూసఫ్‌జాయ్ మరియు ఆంగన్ సావన్ సుఖ వీరి పేర్లు ఎక్కువ వస్తాయి. మరి ఇంత పెద్ద లీడర్ మన దేశంలో పుట్టినపుడు, మరియు ఆయన జన్మదినం నాడు ఆయన గురుంచి తెలుసుకోవటం ఎంతో ముఖ్యం, మరియు ఇప్పుడు ప్రపంచ పరిస్థితుల్లో వున్న శాంతి గురుంచి సమీక్ష అవసఖ్యత ఎంతో వున్నది. శాంతి అనేది మన ఇంట్లో నుంచి ప్రారంభము కావాలి. మనలో చాల మంది మన ఇంటి ముంగిట శాంతి వనం లేదా శాంతి విహార్ లేదా శాంతి నిలయమని వ్రాసుకుంటాము . దాని అర్థం శాంతి అనేది మన ఇంటి నుంచి ప్రారంభము కావాలి. పిల్లలకి ప్రశాంతత గురుంచి వివరించాలి. శాంతి అవసరం నేడు జాతీయ సరిహద్దులను దాటి మానవ జీవితంలోని ప్రతి అంశాన్ని తాకింది. ప్రపంచ సంఘర్షణల నుండి పర్యావరణ సంక్షోభాలు, సామాజిక న్యాయం మరియు వ్యక్తిగత మానసిక ఆరోగ్యం వరకు, స్థిరమైన మరియు సంపన్నమైన భవిష్యత్తు కోసం శాంతి ప్రాథమికమైనది. శాంతిని సాధించడానికి సమిష్టి కృషి ఎంతో అవసరం. ఇది మన ఆదర్శాలు కంటే ఎక్కువబీ ఇది మన మనుగడకు మరియు భవిష్యత్తు తరాల శ్రేయస్సుకు తక్షణ అవసరం. ఇప్పుడు చర్య తీసుకోవడానికి సమయం ఆసన్నమైంది మరియు సమాజంలోని ప్రతి స్థాయిలో మన చర్యలు, విధానాలు మరియు పరస్పర చర్యలకు శాంతి మార్గదర్శక సూత్రంగా ఉండాలి.ఈ కాలంలో శాంతి చాలా ముఖ్యమైన అంశంగా మారింది. ప్రస్తుత సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్లో శాంతి లేకపోవడం మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఒకటి. మన ప్రపంచం వివిధ సమస్యలతో కుంగిపోతున్న వేళ, శాంతి సాధించడం వ్యక్తిగత, సమాజ మరియు అంతర్జాతీయ స్థాయిలో అత్యంత అవసరం.ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వివాదాలు, యుద్ధాలు శాంతికి అడ్డంకిగా మారాయి. కొన్ని దేశాల్లో జరుగుతున్న ఘర్షణలు, రాజకీయ విభేదాలు, మత పరమైన అసహనం వంటి సమస్యలు సామాజిక సంఘటనలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ వివాదాలు కేవలం దేశాలు మాత్రమే కాదు, సామాజిక సమగ్రతను కూడా దెబ్బతీస్తున్నాయి. అంతేగాక, ఆర్థిక అసమానతలు, అన్యాయం, మరియు పేదరికం సమాజంలో అసమతౌల్యాలను సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితులు సమాజంలో



ఒత్తిడిని పెంచుతూ, శాంతిని దూరంగా ఉంచుతున్నాయి. సమాజంలో వర్గాల మధ్య సమానత్వం మరియు సమన్యాయం లేకపోతే శాంతి సాధ్యం కాకపోతుంది.పర్యావరణ సంక్షోభం ఇప్పుడు శాంతిని మరింత ప్రమాదంలో పడేస్తోంది. వాతావరణ మార్పుల కారణంగా వచ్చిన కరువు, వరదలు, మరియు ఇతర ప్రకృతి విపత్తులు ప్రపంచవ్యాప్తంగా వనరుల కొరతను కలిగిస్తున్నాయి. ఈ వనరుల కొరత వల్ల దేశాల మధ్య వివాదాలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. నీటి, ఆహార వనరులపై ఉన్న పోటీ భవిష్యత్తులో మరింత వివాదాలకు దారితీయవచ్చు. ఈ సమస్యల పరిష్కారం కోసం దేశాలు సంయుక్తంగా పనిచేయడం అవసరం.శాంతిని సాధించేందుకు ప్రతి వ్యక్తి తన వంతు పాత్ర పోషించాలి. ఇది వ్యక్తిగత స్థాయిలో, సామాజిక స్థాయిలో, మరియు అంతర్జాతీయ స్థాయిలో సామూహిక బాధ్యతగా మారింది. వ్యక్తులందరూ శాంతి, సహనం, మరియు సహకారాన్ని ప్రోత్సహించాలి. సమాజంలోని అన్ని వర్గాలు శాంతి కోసం కృషి చేయాలి. ఇతరుల పట్ల ఆత్మీయత, సహనం, మరియు సహకారం ఉంటే మాత్రమే శాంతి సాధ్యమవుతుంది. ప్రపంచ స్థాయిలోనూ, ప్రతి దేశం సంయుక్తంగా శాంతి కోసం కృషి చేయాలి. వ్యక్తిగత స్థాయిలో మానసిక శాంతి కూడా చాలా ముఖ్యం. నేటి వేగవంతమైన జీవన విధానంలో, ఒత్తిడి, మానసిక క్షోభలు వ్యక్తుల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. వ్యక్తులు తమంతట తాము ప్రశాంతంగా ఉంటేనే సమాజంలో శాంతి స్థిరపడుతుంది. మానసిక ఆరోగ్యం మరియు మనశ్శాంతి క్రమం తప్పకుండా నిర్వహించుకోవడం ద్వారా వ్యక్తులు సామాజిక సంబంధాలను మెరుగుపరచి, సమాజంలో శాంతిని వ్యాప్తి చేయగలరు.ఈ క్రమంలో, శాంతి సామూహిక బాధ్యతగా మారింది అనేది స్పష్టమవుతుంది. వ్యక్తులు, సమాజాలు, మరియు ప్రభుత్వాలు సమిష్టిగా పనిచేసే సమయంలోనే నిజమైన శాంతిని సాధించగలుగుతాము. శాంతి లేకుండా మన అభివృద్ధి కూడా స్థిరంగా ఉండదు. అందుకే, శాంతి కోసం మనము ఇప్పుడు మరింత కృషి చేయాలి.

**(రచయతలు: జిఎన్ఆర్ ప్రసాద్ మరియు షేక్ అల్తాఫ్ హుస్సేన్ బాషా)**

## నిరుపేద వృద్ధురాలు కు బియ్యం నిత్యావసర సరుకులను అందజేసిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్



రామగుండం: (శుభోదయం న్యూస్) : రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ భీమునిపట్నం కు చెందిన సిరికొండ సత్యవతి 75 సంవత్సరాల వృద్ధురాలు చిన్న రూము అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తుందని సత్యవతి అమ్మకు కొడుకులు బిడ్డలు ఎవ్వరు లేని అనాథగా రూంలో ఒంటరిగా ఉంటుందని తినడానికి ఇంట్లో బియ్యం నిత్యావసర సరుకులు లేక ఒక పూట తిని మరో పూట పస్తులు ఉంటూ కాలం ఎల్లదీస్తుందని నా అనే వారు ఎవరు లేరని గవర్నమెంట్ ఇచ్చే పించెన్ మీదనే ఆధారపడి బ్రతుకుతుందని ఈ వృద్ధాప్యంలో ఉన్న సత్యవతి అమ్మ ఒంటరిగా ఉంటుందని సత్యవతి అమ్మ పరిస్థితిని గమనించిన చుట్టుపక్కల వారు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు సత్యవతి అమ్మ యొక్క పరిస్థితిని ఫోన్ ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించి మంగళవారం రోజున 25 కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులు అమ్మకు అందజేసినట్లు స్థానికులు తెలిపారు సత్యవతి అమ్మ యొక్క దీనస్థితిని మల్లేష్ అన్న దృష్టి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి ఒక నెలకు సరిపడు బియ్యం నిత్యవసర సరుకులు అందజేసి దాతృత్వం చాటరని ఈ సందర్భంగా స్థానికులు మడిపెల్లి మల్లేష్ అన్నకు మరియు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాట్లు రెండోవ డివిజన్ భీమునిపట్నం ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు పుల్లూరి నాగభూషణం కాలని వాసులు పాల్గొన్నారు.

## రైతులకు షరతులు లేకుండా వంద శాతం రుణమాఫీచేయాలి

### మాజీ ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్





రామగుండం: అక్టోబర్01, (శుభోదయం న్యూస్) పెద్దపల్లి జిల్లాలోని రైతులందరికి వంద శాతం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు అన్నారు. జిల్లాలోని రైతులందరికి రుణమాఫీ చేయాలని కోరుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు మాజీ ఎమ్మెల్యే లు దాసరి మనోహర్ రెడ్డి కోరుకంటి చందర్ గారు మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ గారు పెద్దపల్లి జిల్లా కలెక్టర్కు కార్యాలయం లో ఆడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ... ఎన్నికలు సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి గారు రైతులందరికి రుణమాఫీ చెస్తమని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చారని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. కేసీఆర్ గారి ప్రభుత్వం లో రుణమాఫి వచ్చిన వారందరికి ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు రఘువిర్ సింగ్ దాసరి ఉషా తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో గేదె మృతి



లింగంపేట్(శుభోదయం న్యూస్ ):- మండలంలోని భవానీపేట గ్రామానికి కత్తూరి కిషన్ గేదెను మేతకు తీసుకువెళ్లగా, ప్రమాద వశత్తు బాయికాడి బాలయ్య బోరు బావి వద్ద బర్రె భవానిపేట శివారు వ్యవసాయ భూమిలో సర్వీస్ వైరు తెగి కింద పడడంతో పాలిచ్చేది గేదె మృతి చెందిందన్నారు. సుమారుగా దాని విలువ 50 వేలు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



దోమ, (శుభోదయం న్యూస్):వికారాబాద్ జిల్లా దోమ మండల మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండగ అని ప్రధానోపాధ్యాయులు పాండు సార్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించరు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యయుల బృందం, విద్యార్థి విద్యార్థినీలు అంగన్వాడి బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు మాక్ ఎన్నికలు






హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఈరోజు, సిబిఐటి లోని ఎలక్టరేట్ లిటరసీ క్లబ్ (ఇఎల్సి) ఎన్నికల ప్రక్రియను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు మాక్ ఎన్నికలును నిర్వహించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు ప్రసంగిస్తూ మాక్ ఎన్నికలు యువకులకు మరియు తొలిసారిగా ఓటు ఉపయోగించుకుంటున్న వారు ప్రజాస్వామ్య ప్రక్రియ గురించి అర్థం చేసుకోవటానికి సాధనంగా ఉపయోగపడతాయి. నిజమైన ఎన్నికలను అనుకరించడం ద్వారా, పాల్గొనేవారు ఓటింగ్ విధానాలు, ప్రచారం మరియు సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతతో సహా ఎన్నికలు ఎలా పని చేస్తాయనే దానిపై లోతైన అవగాహన పొందుతారుని తెలిపారు. ఇఎల్సి క్లబ్ యొక్క కన్వీనర్ మరియు కళాశాల పిఆర్ఓ డాక్టర్ జిఎన్ఆర్ ప్రసాద్ ప్రసంగిస్తూ ఎన్నికల కు సంబంధించిన లాజిస్టిక్‌లను అర్థం చేసుకోవడం ద్వారా ఓటర్లు వాస్తవ సంఘటనకు తమను తాము అర్థం చేసుకొనే అవకాశాన్ని ఇది కల్పిస్తుందిని తెలిపారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు మన దేశం ఎక్కువ అబిమానించే చిత్ర పరిశ్రమ హీరోను ఎవ్వరో తెలుకోవటానికి ఎన్నికల నిర్వహించారు. ఈ కార్యక్రమ ధ్వారా విద్యార్థులు మన దేశం యొక్క ప్రజాస్వామ్యం మరియు ఎన్నిక ప్రక్రియ గురుంచి ప్రాక్టికల్ గా తెలుకున్నారు.

## హెచ్.ఐ.వి.ఎయిడ్స్ పై విద్యార్థులకి అవగాహన కార్యక్రమం





స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు "మీకు తెలుసా "ఐ.ఈ.సి హెచ్ఐవి ఎయిడ్స్ పై 01/10/24 తేదీన ఇటుకులపల్లి గ్రామములో రైపర్ కళాశాల నందు విద్యార్థులకి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీ.పీ.ఎం భాస్కర్ మాట్లాడుతూ హెచ్ఐవి మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులగురించిన సమాచారాన్ని అందించారు. రాష్ట్రంలో ఇంటెన్సిఫయిడ్ ప్రచార కార్యక్రమాన్ని "మీకు తెలుసా ?" అన్న నినాదంతో నాకో,ఏపిశాక్స్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ చేపడుతోంది.ఇందులో భాగంగా హెచ్.ఐ.వి ఎలా వస్తుంది ఎలా రాదు,ఒక వేళ హెచ్.ఐ.వి పాజిటివ్ అయితే ఏ ఆర్ టి మందులు తీసుకుని ఈ వైరస్ నుండి పూర్తిగా కోలుకొని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు.లింక్ వర్కర్ స్కీమ్ డీ.ఆర్.పి రమేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు హెచ్ ఐవి గురించిన అవగాహన కలిగి ఉండాలని యువత చెడు సావాసం చెడు మధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండి హెచ్.ఐ.వి బారిన పడకుండా జీవితాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు.అలాగే సూపర్వైజర్ పెద్దన్న మాట్లాడుతూ హెచ్ ఐవి వ్యాధి సోకిన వారి పట్ల ప్రేమతో కలసి మెలసి జీవించాలని వారిని వివక్షతకు గురిచేయకూడదని అలాగే హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి, 1097 టోల్ ఫ్రీ నెంబరు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వినోద్ కుమార్ సి.పి.ఎం భాస్కర్,డీ ఆర్ పి రమేష్ యాదవ్, జోనల్ సూపర్వైజర్ పెద్దన్న,లింక్ వర్కర్ స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.తరువాత గోడపత్రికలు విడుదల చేసి కరపత్రాల ద్వారా విద్యార్థులకి అవగాహన కల్పించారు.

## ప్రజలకు మేలు చేయాలన్న ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### ఎమ్మెల్యే రామును మర్యాదపూర్వకంగా కలిసిన గుడివాడ ఎక్సైజ్ సీఐ.... అధికారులు



గుడివాడ, (శుభోదయం న్యూస్): ప్రజలందరికీ మంచి చేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమీ ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా.... ప్రజలకు మేలు చేసేలా అధికారులు పనిచేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. గుడివాడ ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు చేపట్టిన పి. వెంకటరమణ, గుడివాడ, నందివాడ ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టిన హేమ సుష్మిత,ఆశాలతలు మంగళవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రామును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాఖపరమైన అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.... ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా.... విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే రాము తదితరులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాముకు అధికారులు పుస్తకాలు జ్ఞాపికాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు 6 గురు కరేడు విద్యార్థులు ఎంపిక



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): మండలంలోని కరేడు పాతాళం పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పన్నూరు శ్రీనివాసులు తెలియజేశారు. సోమవారం సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో జరిగిన అండర్ 19 ఉమ్మడి ప్రకాశం జిల్లా వాలీబాల్, కబడ్డీ ,టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన పదో తరగతి చదువుతున్న వి. భారతి, వి.మేఘన, కె సుష్మ వాలీబాల్ జట్టుకు, కె.నిరీష, వి.రోహిణి కబడ్డీ జట్టుకు 9వ తరగతి చదువుతున్న బి.నందిని టెన్నికాయిట్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ ఓగుబోయిన శ్రీనివాసులు తెలియజేశారు. వీరు వివిధ జిల్లాల్లో జరిగే వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ల లో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటంగారి బాలేశ్వరరావు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రెటరీ కె.కృష్ణ మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది గ్రామస్తులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్ నోటు పుస్తకముల పంపిణీ



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో ఈరోజు కందుకూరు మండలం మాల్యాద్రి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, నోటు పుస్తకములు పంపిణీ చేయడం జరిగింది.అదేవిదంగా మాచవరం వై. కాలనీ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్, గడియారం అందజేయడం జరిగింది. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి గౌతమ్ శివతేజ వారి మిత్ర బృందం కలిసి చిన్న వయసు నుంచే మేక్ ఎ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద ఎస్టి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఏ వి ఆర్ మూర్తి సూచనతో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లు వాటర్ బాటిళ్లు అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇలాగే మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, చీదెళ్ళకృష్ణ ,మేక్ ఏ చేంజ్ సొసైటీ ఫౌండర్ పి.గౌతమ్ శివ తేజ,ఎన్. చిరంజీవి, కే.వీ. నాగేంద్రబాబు, ఎస్ ప్రణీత్, మాల్యాద్రి కాలనీ ఉపాధ్యాయురాలు జె. పద్మ, ప్రధానోపాధ్యాయులు ఏ వి ఆర్ .మూర్తి ఎస్ ఎంసీ చైర్మన్ పరుచూరి మాధవరావు,వి.సి.కొమర సరోజిని గార్లు పాల్గొన్నారు.



## ఇసుక క్వారీలను తెరిపించాలి, అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి!

### అఖిల భారత రైతు కూలీల సంఘం (ఏ ఐ కె ఎమ్ యస్ ) జిల్లా అధ్యక్షులు డి.పి.పోలయ్య




నెల్లూరు జిల్లా సైదాపురం మండలం (శుభోదయం న్యూస్): భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యు బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్,బి.సి.డబ్ల్యూ.యు సంఘాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇసుక క్వారీలను తెరిపించి అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును యధావిధిగా అమలు చేయాలని డిమాండు చేస్తూ సైదాపురం తహశీల్దారు కార్యాలయము వద్ద ధర్నా చేసి తహశీల్దారు వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఆ ధర్నాని ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీల సంఘం జిల్లా అధ్యక్షులు డి.పి.పోలయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో రాష్ట్ర వ్యాప్తంగా 45 రకాల వృత్తులలో 35 లక్షల మంది కార్మికులు ఈ రంగానే నమ్ముకుని జీవిస్తున్నారు.భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు గడిచిన ఐదు సంవత్సరాలే కాకుండా ప్రస్తుతం కూడా పని చేసే చోట ఇసుక అందుబాటులో లేక పనులు కోల్పోయి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.భవన నిర్మాణ రంగంలో పని చేసే కార్మికుడుపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితుల్లో ఈ రోజు భవన నిర్మాణ రంగం ఉంది.కొత్తగా కొలువు తీరిన ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులకు ఇసుక ఉచితంగా ఇచ్చి వారికి జీవనోపాధి చూపిస్తామని చెప్పి భవన నిర్మాణ రంగంలో పని చేసే కార్మికులకు ఆశలు నింపి అధికారంలోకి వచ్చి ప్రభుత్వం 100 రోజులు గడుస్తున్నా ఇసుక అందని ద్రాక్షగా మారిన పరిస్థితి అన్నారు.ఇప్పటికైనా జిల్లాలో ఇసుక రీచ్లన్నీ తెరిచి అందరికీ అందుబాటులో ఇసుక ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని ఎన్నికల ముందు ఇచ్చిన హామిని నిలబబెట్టుకోవాలి అని అయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పటు కోసం లక్షలాదిమంది కార్మికులు అనేక సంవత్సరాలు పాటు సుదీర్ఘ కాలం పాటు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డుని నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు వున్నాయన్నారు.సంక్షేమ బోర్డులో అమలు చేసే సంక్షేమ పథకాలను కార్మికులకు అందే పరిస్థితుల్లో ఈ రోజు సంక్షేమ బోర్డు లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ప్రేమ ఇసుక విడుదల చేయటం పై లేకపోవడం బాధాకరం అన్నారు.ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు నిలుపుదల చేసేందుకు ఇచ్చిన 1214 సర్కులర్ను రద్దుచేసి ఐదు సంవత్సరాలుగా ప్రమాదాల బారిన పడ్డ కార్మికులకు ఇవ్వవలసిన నష్టపరిహారం తక్షణమే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.అక్టోబర్ 1వ తారీఖున బి సి డబ్ల్యూ యు,ఐ ఎ ఫ్ టి యు సంఘాలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా అక్టోబర్ 1వ తారీఖున సైదాపురం తహశీల్దారు కార్యాలయము వద్ద ధర్నాచేసి తహశీల్దారు వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమములో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయుకులు కె.చెంగల్ రావు,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయుకులు డి.శ్రీనివాసులు,బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కె.ఈశ్వరయ్య,పి.వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా.. మన్నించు..!

- ఎన్నో ఏళ్లుగా ఆదరణ కరువు
- పగుళ్లు వచ్చి శిథిలావస్థకు చేరిక
- కనీసం రంగులకూ నోచని వైనం



రెంటచింతల(శుభోదయం న్యూస్): స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ స్వచ్ఛంద సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని ఆనందంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ నాడు ప్రతి ఇంటి పై జాతీయ జెండాలను ఎగురవేసి, ర్యాలీలు నిర్వహించటం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే దేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన జాతిపిత విగ్రహాలను ఎవరు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. జాతీయ పండుగ కార్యక్రమాలకు హడావిడి చేసే అధికారులు దేశానికి స్వాతంత్ర్యం రావడానికి పోరాటం చేసిన గాంధీజీని మరిచారు.మండల కేంద్రమైన రెంటచింతలలోని మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట ఉన్న గాంధీజీ విగ్రహం ఎన్నో ఏళ్లుగా నిరాదరణకు గురై శిథిలావస్థకు చేరుకుంది. గాంధీ విగ్రహానికి ఇప్పటివరకు ఏ ఒక్కరూ పూలమాల కూడా వేయలేదు. శిథిలావస్థకు చేరుకుంటున్న ఆ విగ్రహం వైపు కన్నెత్తి చూసేవారు కూడా లేరు. విరిగిన చేయి, చేతి కర్ర, పెచ్చులూడిన కాలుతో గల గాంధీ విగ్రహానికి పాటు దిమ్మెకు సైతం పెచ్చులూడాయి. కనీసం వజ్రోత్సవాల సందర్భంగా అయినా విగ్రహానికి మరమ్మత్తులు చేసి, రంగులు వేస్తారని ఆశించినా ఎవరూ దాని వైపు చూసిన పాపాన పోలేదు. గాంధీ జయంతి, వర్ధంతికి విగ్రహాలకు పూలమాలలు వేస్తున్న అధికారులు రోడ్డు పక్కన ఉన్న ఈ విగ్రహాన్ని పట్టించుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. తరతరాలకు స్ఫూర్తి ప్రదాత అయిన గాంధీజీని గౌరవించేలా ఇప్పటికైనా మరమ్మత్తులు చేయించి జాతిపితకు ఘనమైన నివాళిగా అధికారులు, ప్రజా ప్రతినిధులు తోడ్పడాలని స్థానికులు కోరుతున్నారు.

## చెకుముకి సైన్స్ ప్రతిభ పోటీల్లో రామకృష్ణ గురుకులం విద్యార్థులు రాణింపు



రెంటచింతల, (శుభోదయం న్యూస్): విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని తమ కలలను సహకారం చేసుకునేందుకు అడుగులు వేస్తున్నారు రామకృష్ణ గురుకులం ఉన్నత పాఠశాల విద్యార్థులు. విద్యాసంస్థలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని ఒక్కో మెట్టు ఎక్కుతూ ప్రశంసలు అందుకుంటున్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో స్థానిక రామకృష్ణ గురుకులం పాఠశాల విద్యార్థులు రాణించి ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చెకుముకి పోటీల్లో రాణించిన విద్యార్థులు కార్తికేయ, తనూజ, షైనీ లను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రెసిడెంట్ ఆత్మకూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పోటీ పరీక్షలతోనే ప్రతిభ వెలుగులోకి వస్తుందని చెకుముకి లాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కుమారి, శాంతిలతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొణిజేడు చెరువుకు సాగర్ నీరు తరలించండి!

# రైతుల వెతలు తీర్చండి!!




టంగుటూరు, (శుభోదయం న్యూస్): కొణిజేడు గ్రామ చెరువుకు సాగర్ నీరు తరలించి, రైతుల వెతలు తీర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. మంగళవారం కొణిజేడు గ్రామంలో జరిగిన సిపిఎం 5వ శాఖ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, గ్రామంలో చెరువుకు 3వ తూము లేనందున దాదాపు 100 ఎకరాల వరకు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కనుక సంబంధిత అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా స్థానిక ఎస్సీ కాలనీలలో స్మశాన వాటిక సమస్య, ఎలిమెంటరీ స్కూల్ నిర్మాణాలను చేపట్టాలని కంకణాల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి రాము, వి మోజెస్, మీరస్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు టంగుటూరు విద్యార్థిని తేళ్ళ రిషిత ప్రియ!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని తేళ్ళ రిషిత ప్రియ (టంగుటూరు) రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు, ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీమతి ఎన్ అరుణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సెప్టెంబర్ 30 న ప్రకాశం జిల్లా పేర్నమిట్ట హైస్కూల్లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అరుణ తెలిపారు. త్వరలో విజయనగరంలో జరుగు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో రిషిత ప్రియ పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పిఎస్ తులసి ప్రభ, స్టాఫ్ సెక్రటరీ జి యాకోబు, ఉపాధ్యాయులు సిహెచ్ రమాదేవి, వైయల్ శ్రీనివాసులు, పి నరసింహారావు, ఆర్ మనోహర్ రావు, జే వెంకటేశ్వర్లు, కే పుష్పలత, ఎస్.కె షమీం మరియు పాఠశాల సిబ్బంది రిషిత ప్రియకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రజలను ఆదుకోవడం నారావారి కుటుంబానికే సాధ్యం

### ఓబినేని శ్రీనివాసులు యాదవ్



సిద్ధవటం, అక్టోబర్ 1 (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని ఎస్ రాజంపేట గ్రామపంచాయతీలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆదేశాల మేరకు ఎస్ రాజంపేట గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ పార్ల రమణయ్య ఆధ్వర్యంలో అర్హులందరికీ పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది ఏ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి కార్యకర్త ఓబినేని శ్రీనివాసులు యాదవ్, గంగయ్య, సుధా, నాగ సుబ్బయ్య, గొల్లపోలు శివయ్య, సుధాకర్, పార్ల శ్రీనివాసులు, అయ్యవారయ్య, మరికొందరు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

### ఈవి రమణ (ఏడిఏ కనిగిరి)



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):సమాచార హక్కు చట్టం కింద ప్రతి పౌరుడికి ప్రభుత్వ కార్యాలయంలో అవసరమైన సమాచారం పొందే హక్కు ఉందని, ప్రతి పౌరుడు సమాచార చట్టం హక్కు పై అవగాహన కలిగి ఉండాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ( కనిగిరి) ఈవి రమణ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రాలను తనిఖీ చేయడం, రికార్డుల్లో ఉన్న సమాచారాన్ని చూడడం, వాటి నకలు, సర్టిఫైడ్ కాపీలు పొందడం, ఫ్లాపీలు, డిస్కులు, టేపులు, వీడియో క్యాసెట్ల రూపంలో ఇతర ఎలక్ట్రానిక్ రూపంలో సమాచారాన్ని పొందవచ్చని ఆయన వివరించారు. అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వ విభాగాలు ప్రజలకు జవాబుదారీగా ఉండడం కోసం సమాచార హక్కు చట్టం 2005లో ప్రవేశపెట్టారని అన్నారు. దరఖాస్తు కోసం నిర్దిష్ట నమూనా ఏమీ ఉండదని తెల్ల కాగితంపై చేతితో రాసి టైప్ చేసి కానీ సమాచారం కోరవచ్చని అన్నారు. ఇందుకుగాను దరఖాస్తుదారుడు పది రూపాయల రుసుము చెల్లించాలని తెలిపారు. బిపిఎల్ కేటగిరి వారు ఏమీ చెల్లించాల్సిన అవసరం ఉండదని అన్నారు. కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు అధికారులు అందించాల్సి ఉంటుందని అలా చేయని పక్షంలో అప్పీలుకు వెళ్లేందుకు పౌరులకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏడిఏ ఈవి రమణ , ఎంఈఓ జి కరుణ కుమారి, ఎమ్మార్వో బివి రమణారావు, ఎంపీడీవో సురేష్, ఎం ఏ ఓ కే రాధ, ఏపీవో మాల్యాద్రి, హెచ్ ఓ కుసుమకుమారి, డిటి పృథ్వీరాజ్ పలువురు సచివాలయ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు



# రుణమాఫీపై బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా...



ఎల్లారెడ్డి (శుభోదయం న్యూస్ ):గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న రైతులకు కనీసం లక్ష రూపాయల రుణమాఫీ చేయని బీఆర్ఎస్ ఇప్పుడు రుణమాఫీపై తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని గాంధారి మండలంలో చేపట్టిన రైతు మహాధర్నాలో కొందరు టిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు రుణమాఫీపై సోయి లేకుండా మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓరువలేక రైతు రుణమాఫీ చేయలేదని బూటకపు మాటలు చెబుతూ, రైతులను తప్పుదోవ పట్టించడం సరికాదని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత లక్ష రూపాయలు, రెండో విడత లక్షన్నర రూపాయలు, చేసి మూడో విడత రెండు లక్షల రుణమాఫీ కార్యచరణ కొనసాగుతుందని అన్నారు. ప్రజలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చిందని,కనీసం ఎంత మందికి రుణమాఫీ అయిందనీ తెలియకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల, రైతు సంక్షేమమే అభివృద్ధి లక్ష్మన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ జడ్పిటిసి సామెల్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,మంచిర్యాల విద్యాసాగర్, శకావత్ అలీ, రవీందర్, సాయిబాబా ఆశమెల్ల, శ్రీనివాస్,బాలరాజ్,మాజీ సర్పంచ్లు సాయిలు, రవి,బాలరాజు,మల్లేష్,పర్వయ్య, గ్రామ అధ్యక్షులు, సంజీవ్లు, నాగరాజు, సల్మాన్,సంజీవ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హై సేవ కార్యక్రమ ముగింపు సంబరాలు



కామారెడ్డి జిల్లా(శుభోదయం న్యూస్ ):- సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్, కామారెడ్డి నందు "స్వచ్ఛత హై సేవ ముగింపు కార్యక్రమ సంబరాలు" లో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి శోభారాణి ఆధ్వర్యంలో పెన్నులు, క్యాపులు, గ్లోవ్స్, డైరీ లు ఇవ్వటం జరిగింది . ఈ స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ నినాదం "నేను కాదు మీరు" కాబట్టి ఎన్ ఎస్ ఎస్. విద్యార్థినులు సమాజ సేవ లో భాగంగా మర్కల్ గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ నిర్మూలన గురించి అవగాహన సదస్సులను, ర్యాలీ నీ నిర్వహించారు. అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్వచ్ఛత హై సేవ ముగింపు కార్యక్రమం లో భాగంగా వైస్ ప్రిన్సిపాల్ ఆర్. ఉదయిని,డాక్టర్ శ్రావణి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి చంద్రకళ ,సభ్యురాళ్ళు నేహా , అఫ్ష , నవనీత, ఝాన్సీ ,అధ్యాపక బృందం ,విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్న తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు మండలం , పందలపాడు గ్రామంలో అక్టోబరు నెల ఒకటో తేదీ తెల్లవారుజాము నుంచే ప్రభుత్వ అధికారులచే పంపిణీ చేయుచున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఆదిలక్ష్మి , అంగన్వాడీ వర్కర్ శశికళతో కలిసి పెన్షన్లు పంపిణీ చేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా మోషే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటో తేదీ ప్రభుత్వ అధికారుల ద్వారా ఇంటివద్దకే వచ్చి



వృద్ధులు , వితంతువులకు 4000 వేల రూపాయలు మరియు వికలాంగులకు 6000 వేల రూపాయలు పెన్షన్లు పంపిణీ చేయడంతో పెన్షన్ దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు మోషే మీడియాకు తెలియజేశారు. వాలంటరీ వ్యవస్థతో సంబంధం లేకుండా ఒకటో తేదీనే ప్రభుత్వ అధికారులచే పూర్తిస్థాయిలో పెన్షన్లు పంపిణీ చేయించడం హర్షించదగ్గ పరిణామన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గౌడపేరు శ్యాంసన్ , వర్ల జోసెఫ్ కిషోర్ , వర్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.....

## సూర్య వెలుగు జాతీయ దిన పత్రిక ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చిన రక్తదాతలు



యాడికి (శుభోదయం న్యూస్ ):మండల కేంద్రంలో శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి వద్ద ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరం కి భారీ స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలియజేశారు. అక్టోబర్ 1 జాతీయ రక్తదాతల దినోత్సవం, సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక నాలుగవ వార్షికోత్సవం మరియు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక విలేఖరి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 88 యూనిట్ల రక్తాన్ని సేకరించామని భారీ ఎత్తున స్పందన లభించినందుకు రక్త దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని యాడికి మే ఐ హెల్ప్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమంలో సేకరించిన రక్తాన్ని 30% యూనిట్ లని అనంతపురం గవర్నమెంట్ బ్లడ్ బ్యాంకుకు అందజేయబడుతుందని సేవ బ్లడ్ సెంటర్ తాడిపత్రి పేరి అశోక్ కుమార్ తెలియజేశారు. ఈ రక్తదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం గా 5000 రూపాయలను నేతిబొట్టు కుళ్ళాయమ్మ జ్ఞాపకార్థంగా ఆమె బంధువులు మైసూరు కుళ్లాయప్ప, మైసూరు మురళి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి అందించడం జరిగింది. ఈ రక్తదాన కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది డాక్టర్ పెనుగొండ శివకుమార్, టెక్నికల్ సూపర్వైజర్ పేరి విజయ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్ కుమార్, పేరి అశోక్ కుమార్, సుమిత్ర,స్వప్న, సూర్య వెలుగు జాతీయ దినపత్రిక యాడికి విలేఖరి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి , పెద్దవడుగూరు విలేఖరి పర్లపాటి మహేంద్ర, గుత్తి సూర్య వెలుగు విలేఖరి కాయపాటి నరేష్ యాదవ్, యాడికి యువతరం విలేఖరి బండారు ధనుంజయ యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, చందగాని ధృవ నారాయణ, బడిగించల వేణు, సాయివరపు నాగరాజు, చింతా నరసింహ, సిద్ధపటం తిరుమలరెడ్డి,మెటికల చెన్నయ్య, సాకరే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, కావలి సుధాకర్ (వెంకటాంపల్లి) వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది...

## జిన్నారం మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన జిన్నారంగ్రామ ప్రజలు



పటాన్చెరు(శుభోదయం న్యూస్ ):సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం జిన్నారం గ్రామం లో నిర్మిస్తున్న శివాలయ గుడి ఎదుట కొంతమంది మా పట్టా భూమి అని కడీలు పాతడంతో శివాలయం మందిర నిర్మాణానికి ఆటంకం కలిగించవద్దని మరోసారి సర్వే నిర్వహించి ఇబ్బంది జరగకుండా దేవుని ఆలయానికి సహకరించాలని గ్రామ ప్రజలు పెద్దలు కలిసి సోమవారం రోజు తహ శీల్దార్ కు వినతి పత్రం అందజేసి శివాలయం ఎదురుగా పాతిన కడీల ను తొలగించి గుడి నిర్మాణంలో ఆటంకం జరగకుండా గ్రామ ప్రజలు ఆరాధ్య దైవంగా కొలుస్తూ ప్రతిష్టాత్మకంగా టెంపుల్ నిర్మాణానికి జిన్నారం గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా సంపూర్ణ సహకారంతో శివాలయ గుడిని నిర్మాణం చేసి భక్తిశ్రద్ధలతో కొలుస్తూ గ్రామం సస్యశ్యామలంగా పచ్చటి పంట పొలాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ ప్రతిష్టాత్మకంగా మందిరాన్ని నిర్మిస్తున్నామని ఈ గుడికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా సమస్య పరిష్కరించాలని వివరించారు, మరొక్కసారి సర్వే నిర్వహించి సమస్య పరిష్కార దిశగా గ్రామస్తులకు గుడి నిర్మాణానికి సంపూర్ణ సహకారాన్ని అందించాలని గ్రామ పెద్దలు ప్రజలు కోరడం జరిగింది, జిన్నారం మండల తహశీల్దార్ మాట్లాడుతూ వారం రోజుల్లో సర్వే నిర్వహించి గ్రామ ప్రజలకు సహకరిస్తానని జిన్నారం గ్రామ నాయకులకు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగేటి ప్రతాపరెడ్డి, కోరబోయిన నరేష్, పుట్టి భాస్కర్, ఎనగండ్ల నరేందర్ గౌడ్, గొర్ల శ్రీనివాస్ యాదవ్, నీలం నర్సింలు, ఫణిందర్,రాజేందర్ రెడ్డి, కమ్మరి విష్ణుమూర్తి, దోమడుగు రమేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛత హై సేవ కార్యక్రమ ముగింపు సంబరాలు



కామారెడ్డి జిల్లా(శుభోదయం న్యూస్ ):- సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్, కామారెడ్డి నందు "స్వచ్ఛత హై సేవ ముగింపు కార్యక్రమ సంబరాలు" లో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి శోభారాణి ఆధ్వర్యంలో పెన్నులు, క్యాపులు, గ్లోవ్స్, డైరీ లు ఇవ్వటం జరిగింది . ఈ స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ నినాదం "నేను కాదు మీరు" కాబట్టి ఎన్ ఎస్ ఎస్. విద్యార్థినులు సమాజ సేవ లో భాగంగా మర్కల్ గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ నిర్మూలన గురించి అవగాహన సదస్సులను, ర్యాలీ నీ నిర్వహించారు. అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్వచ్ఛత హై సేవ ముగింపు కార్యక్రమం లో భాగంగా వైస్ ప్రిన్సిపాల్ ఆర్. ఉదయిని,డాక్టర్ శ్రావణి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి చంద్రకళ ,సభ్యురాళ్ళు నేహా , అఫ్ష , నవనీత, ఝాన్సీ ,అధ్యాపక బృందం ,విద్యార్థినులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వృద్ధులు వికలాంగులు చేనేత కార్మికులు ఆనందోత్సవం





సిద్ధవటం, అక్టోబర్ 1 ( శుభోదయం న్యూస్ ): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పరిపాలనలో మన రాష్ట్రం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో దేశ చరిత్రలో వినూత్నంగానవికలాంగులు చేనేత కార్మికులకు దళారీ వ్యవస్థకు మార్పుగా ప్రభుత్వ ఉద్యోగులచే నేరుగా వాళ్ళ ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం సంచలన మార్పుగా ఉందని రాజంపేట పార్లమెంటు కార్యదర్శి అల్లూరు నాగమణి రెడ్డి తెలియజేశారు మండల పరిధిలోని తక్కువలు గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు అలాగే జంగాలపల్లి గ్రామపంచాయతీలో కూడా రాజంపేట నియోజకవర్గం యువ నాయకుడు దారపునేని రాజా నాయుడు గారి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తెలుగుదేశం కార్యకర్తలు అయ్యప్ప నాయుడు నాగభూషణం నాయుడు, వెంకటసుబ్బయ్య యాదవ్, జయరామ్ యాదవ్, సురేష్ నాయుడు మరికొందరు పాల్గొన్నారు.

## ఏలూరు ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన యం. అచ్యుత అంబరీష్



(శుభోదయం న్యూస్ )స్టేట్ బ్యూరో:ఏలూరు, ఏలూరు డివిజన్ ఆర్డిఓగా నియమితులైన యం. అచ్యుత అంబరీష్ సోమవారం ఏలూరు ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏలూరు డివిజన్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన యం. అచ్యుత అంబరీష్ కు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆర్డీవో అచ్యుత అంబరీష్ జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ డి. పుష్పమణి వారిని కలిసి పూలమొక్కలను అందజేశారు.

## ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులుగా డాక్టర్ ఆకుపాటి నియమకం

### ఆకుపాటిని అభినందించిన పలువురు ప్రముఖులు






ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ): ప్రజాస్వామ్యంలో ప్రజలచేత ఎన్నిక కాబడిన ఎంపీటీసీ లను ప్రజా ప్రతినిధులుగా గుర్తించాలని ప్రకాశంజిల్లా ఎంపిటిసిల చైతన్య సదస్సు లో పలువురు ఎంపిటిసిలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఒంగోలులో స్థానిక మల్లయ్య లింగం భవన్ లో నేషనల్ లోకల్ గవర్నమెంట్స్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి జి. వీర భద్రా చారి అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ ల హక్కులు,భాధ్యతలు,విధులు,నిధులు అధికారాల కై ఎంపిటిసిలు అందరూ సంఘటితమై ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్నారు. ఎంపీటీసీ లుగా నెగ్గి మూడేళ్లైనా గ్రామాల్లో ఒక్క ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. రానున్న రెండేళ్లలో నైనా ఎంపిటిసిలు గా ప్రాధాన్యత పొందేందుకు సంఘటితంగా ప్రభుత్వం తో హక్కుల కోసం పోరాడాలని వీర భద్రా చారి పిలుపునిచ్చారు.



### ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులుగా ఆకు పాటి ఏకగ్రీవ ఎన్నిక

అనంతరం జిల్లా ఎంపీటీసీ సంఘం నకు అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా పామూరు ఎంపీటీసీ (రెండవ ప్రాదేశికం)డాక్టర్ ఆకుపాటి వెంకటేశ్వర్లు ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి గా కొత్తపట్నం ఎంపీటీసీ ఆర్.వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అర్ధవీడు మండలం యాచారం ఎంపీటీసీ,మాజీ ఎంపీపీ నన్నెబోయిన రవికుమార్,ఉపాధ్యక్షులుగా మద్దిపాడు మండలం లింగం గుంట ఎంపీటీసీ మన్నం క్రిష్ణ కిషోర్,పమిడి నాగేశ్వరరావు,కార్యదర్శి గా అల్లూరు ఎంపీటీసీ శా%శీ%తారావు, కార్యవర్గ సభ్యులుగా ఎం.చిన్న పుల్లమ్మ,రాఘవరెడ్డి,నాగ భూషణం లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాపై విశ్వాసంతో ఇచ్చిన ఈ బాధ్యతను నా శాయశక్తులా ఎంపీటీసీ ల ప్రయోజనాలు కాపాడతానని అన్నారు. ప్రధాన కార్యదర్శి వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూలంగా స్పంది స్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు జిల్లాలో మండల సంఘాలు ఏర్పాటు చేసుకొని జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలలనుండి ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## డాక్టర్ ఉగ్ర ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ):కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గుంటూరులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలను చర్చించిన టిడిపి యువ నాయకులు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, పలువురు మిత్రులు

## బాబు, పవన్ ల పాలనలో ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలు

### జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



స్టేట్ బ్యూరో: గుంటూరు:(శుభోదయం న్యూస్ ):గత వైసీపీ ప్రభుత్వం ఖజానాను పూర్తిగా ఖాళీ చేసినా ఎక్కడా వెనకడుగు వేయకుండా కూటమి ప్రభుత్వం గతంలో కన్నా ఎక్కువ సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పాలనను అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డ్ సృష్టిస్తుందన్నారు. మంగళవారం 69, 70, 71, 72 సచివాలయాల పరిధిలో సిబ్బందితో కలిసి సామాజిక పింఛన్లను అయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అవ్వా తాతలతో పాటూ ఒంటరి మహిళలకూ, వికలాంగులకూ బలమైన ఆర్థిక భద్రతను కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. వైసీపీ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటుందని, బాబు, పవన్ ల పాలనలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని ఆళ్ళ హరి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతకాయల సాయి, గంధం బాబ్జి, బీజేపీ మహిళ నాయకురాలు జూపూడి భవాని, వడ్డే సుబ్బారావు, సచివాలయం సిబ్బంది వరలక్ష్మి, ప్రభ తదితరులు పాల్గొన్నారు

## బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన యోధుడు వీరపాండ్య కట్ట బ్రహ్మాన: నీలం మధు ముదిరాజ్

### వీరపాండ్య కట్ట బ్రాహ్మణ విగ్రహావిష్కరణ



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): 17వ శతాబ్దంలోనే బ్రిటిష్ పాలకుల అరాచకాలను ఎదిరించి వారి నియంతృత్వం పై కత్తి దూసిన మహా యోధుడు వీరపాండ్య కట్ట బ్రహ్మాన అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండలం తుర్తి గ్రామంలో ముదిరాజ్ యువసేన యూత్ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన వీరపాండ్య కట్ట బ్రహ్మాన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం మధుకు నిర్వాహకులు చాపల వల మరియు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం విగ్రహవిష్కరణలో పాల్గొన్న నీలం మధు మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అరాచకాలను పన్నువసులను ఎదిరించి కథనరంగంలోకి దూకి పోరాడిన మహావీరుడు వీరపాండ్య కట్ట బ్రహ్మాన అని కొనియాడారు. మొదటి ఇంగ్లీష్ సైన్యాధిపతి అలాన్ దొర పెద్ద సైన్యంతో కోటపై యుద్ధానికి వస్తే వారిని తరిమి కొట్టి ఓడించిన ఘనత వీర పాండ్యన్ సొంతమన్నారు. అలాంటి మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని ఆ వీరుడు ధైర్యసహసాలను పునికి పుచ్చుకొని నేటితరం యువత ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ నాయకులు పిట్టల వంశీ, నేమురి నరేష్, కథలాపూర్ ముదిరాజ్ మండల అధ్యక్షులు నర్సయ్యపల్లి మధు, మాజీ సర్పంచ్ కొలకాని శేఖర్, మక్కం గంగబుమయ్య, ఆంజనేయులు, మక్కం భాస్కర్, పిసారి సురేష్, లక్ష్మణ్, రాజేష్, మునిరాజ్, యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ జయంతి వేడుకలు



బుచ్చియ్యపేట, (శుభోదయం న్యూస్): మండలంలోని కందిపూడి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో అక్టోబర్ 2 వ తేదీ గాంధీ జయంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే గాంధీయిజం అన్న నినాదంతో మహాత్ముని సిద్ధాంతాలను విద్యార్థుల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్న ఉద్దేశ్యంతో మంగళవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని మండల విద్యా శాఖ అధికారి కాశీ విశ్వేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా వున్న భారతీయులను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపేవారని , అటువంటి పరిస్థితుల్లో గాంధీ అహింసా , శాంతి, నిరసనల ద్వారా బ్రిటీష్ వారిని మన దేశం నుండి తరిమికొట్టారన్నారు . విద్యార్థులకు గాంధీ సిద్ధాంతాలైన శాంతి, సత్యం, అహింస పట్ల అవగాహన కల్పించే తీరుకు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల సిబ్బందిని కొనియాడారు. దిబ్బిడి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె సత్యారావు మాట్లాడుతూ పిల్లలతో దేశ నాయకుల వేషధారణలు, వివిధ రూపకాలు, నృత్య ప్రదర్శనలు వేయించడం ద్వారా వారి జీవితంలో లక్ష్యాలను నిర్దేచించుకోవచ్చాన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ దుర్గాప్రసాద్ , సంఘ జిల్లా కార్యదర్శి శ్రీ దేముడు బాబు , మండలశాఖ అధ్యక్ష, కార్యదర్సులు శ్రీ శేషు కుమార్ ,శ్రీ %జ౧% మధు కృష్ణ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి దుర్గా, ఉపాధ్యాయులు అనురాధ,శివాజీ, శ్రీను గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్కూల్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు వివేకానంద యూత్ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.. అధిక సంఖ్యలో గ్రామస్తులందరు వచ్చి బాల గాంధీలు వేసిన ఉద్యమ సన్నివేశాలను చూసి ప్రోత్సహించిన తల్లిదండ్రులను మెచ్చుకున్నారు.. చివరిగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు మహాత్ముని వేషం వేయించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు..

## దిబ్బిడి లో జిల్లా స్థాయి రగ్బీ పోటీలు



బుచ్చియపేట (శుభోదయం న్యూస్):మండలం లోని విద్యాశాఖ- స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా అండర్ 14, 17 బాల బాలికులకు జిల్లా స్థాయి రగ్బీ పోటీలు మండలంలోని దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో పలు పాఠశాలల నుండి 250 మంది బాలబాలికల, 50 మంది వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో అండర్ 14,-17 లలో బాలురు బాలికల విభాగంలో నాలుగు జట్లు ఎంపిక చేసామన్నారు. ప్రతి జట్టుకు 12 మంది క్రీడాకారులు చొప్పున 48 క్రీడాకారులతో నాలుగు జట్లు ను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్టు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు దసరా సెలవులు ముగిసిన అనంతరం వివిధ జిల్లాలలో నిర్వహించే టోర్నమెంట్లో వీరు పాల్గొంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి. అప్పారావు,స్థానిక ప్రధానోపాధ్యాయులు ఎన్. సత్యారావు,దిబ్బిడి,బుచ్చయ్యపేట సర్పంచులు పేదిరెడ్ల మాణిక్యం (బాషా) సుంకర లక్ష్మి,మాజీ ఎంపీటీసీ గొన్నాబత్తుల శ్రీనివాసరావు,దిబ్బిడి, బుచ్చయ్యపేట గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లచెరువు నూతన ఎస్.ఐ.కు సమస్యల స్వాగతం

### పలు విషయాలపై యువతకు అవగాహన అవసరం



నల్లచెరువు (శుభోదయం న్యూస్ ):మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐ.మక్బూల్ బాషా కు మండలంలో పలు సమస్యల స్వాగతం పలుకుతున్నాయి.స్థానిక బస్టాండ్ కూడలిలో నిత్యం ట్రాఫిక్ సమస్య రోజురోజుకు అధికమవుతోంది.ఉదయం సాయంత్రం పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల బస్సులు,వాహనాలు, రోడ్లకు ఇరువైపులా ఆటోలు,చిరు వ్యాపారస్తులతో నిత్యం బస్టాండ్ కూడలి మొత్తం రద్దీగా ఉంటోంది.దీంతో అప్పుడప్పుడు చిన్నపాటి ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా లేకపోలేదు.బసాండ్ కూడలిలో జాతీయ రహదారి ఉండటంతో నిత్యం ఇటు మదనపల్లి వైపుగా, అటు కదిరి వైపుగా వాహనాలు వేగంగా వెళు తుంటాయి.రోడ్డు నుండి ఇటువైపుకు అటువైపుకు దాటుకునే సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని మండల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.మండలంలో యువత ఎంతో మంది అవగాహన లోపం కారణంగా చెడు వ్యసనాలైన ఆన్లైన్ బెట్టింగులు,క్రికెట్ బెట్టింగులు,వాహనాల రైసింగ్లు,గంజాయి,తెలిసి తెలియని వయసులో లవ్ ఎఫైర్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడుతున్నారు.ఇటువంటి చెడు వ్యసనాలపై యువతకు సంబంధిత పోలీసు యంత్రాంగం అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉంది.అంతేకాకుండా గత నాలుగు నెలల క్రితం మండల కేంద్రంలో వ్యాపారం పేరుతో ఎంతోమంది అమాయకులను బురిడీ కొట్టించిన సంఘటన మండల ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదు.ఇటువంటి మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలకు సంబంధిత పోలీసులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా రాత్రి సమయంలో మండలంలో కొన్నిచోట్ల ఆకతాయికుల ఆగడాలు ఎక్కువైపోయాయి.రాత్రి సమయంలో మద్యం సేవించి రోడ్లపైకి రావడం ప్రభుత్వ, కార్యాలయాలు ప్రైవేట్ కార్యాలయాల ప్రదేశాల్లో మద్యం సేవించడం,వ్యర్థ పదార్థాలను అక్కడే వదిలివేయడం వంటి వాటిని అరికట్టాల్సిన అవసరం ఉంది.మండలంలో జూదరులు, పేకాట రాయుళ్లు సైతం లేకపోలేదు.మండలంలో మరికొన్నిచోట్ల రాత్రి సమయాల్లో దొంగతనాలు సైతం జరగకపోలేదు. వీటిని నియంత్రించాల్సిన నిఘా నేత్రాలు కూడా కొన్నిచోట్ల పని చేయడం లేదని మండల వ్యాప్తంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మరో వైపు మండలంలో ఒక్కో పార్టీకి రెండు,మూడు వర్గాలు ఉండటం కూడా రాజకీయ ఒత్తిళ్లకు దారితీస్తుంది.ఇటువంటి సమస్యల నడుమ బాధ్యతలు చేపట్టిన ఎస్సై మక్బూల్ బాషాకు గతంలో కూడా ఈ మండలంలో విధులు నిర్వహించిన అనుభవం ఉంది. గతంలో విధులు నిర్వహించినప్పుడు మండలంపై ఉన్న అవగాహనతో,ఆయనకు విధుల పట్ల పెరిగిన అనుభవంతో మండలంలో శాంతి పద్ధతులకు ఆటంకం కలగకుండా చూసుకుంటారని మండల ప్రజలు భావిస్తున్నారు.మరి మండలంలో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా,రోడ్డు ప్రమాదాలను,ట్రాఫిక్ సమస్యలు వంటి వాటిని ఎస్.ఐ.మార్బుల్ భాష ఏ విధంగా అరికడతారో వేచి చూడాల్సిందే.

**మండలంలో శాంతిభద్రతలపై ఎస్.ఐ. మక్బూల్ బాషా వివరణ :-**

మండలంలో నెలకొన్న పలు సమస్యలపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు నూతనంగా విధులు చేపట్టిన ఎస్సై మక్బూల్ బాషాను వివరణ కోరగా మండలంలో శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని తెలిపారు.మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో క్రైం,ట్రాఫిక్,మిస్సింగ్, లా అండ్ ఆర్డర్ వంటి వాటిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన వంతు విధులు నిర్వహిస్తానన్నారు.తమ సిబ్బందితో కలిసి మండలంలో శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకుంటామన్నారు.మండల ప్రజలు కూడా పోలీస్ వారికి సహకరించి ప్రతి ఒక్కరూ వారి వారి పనులను సక్రమంగా చేసుకుంటూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని తెలిపారు .మండలంలో యువత చెడుదారులు పట్టకుండా తగిన చర్యలు తీసుకుంటూ నిత్యం చెడు వ్యసనాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టు ఆయుకట్టును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దివి శివరాం సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య రాళ్లపాడు పరిరక్షణ కమిటీ నాయకులు కాకుమాను మాధవరావు రైతు సంఘాల ప్రతినిధులు




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):రాళ్లపాడు చెరువులో చేపలు పట్టేందుకు వారికి అధికారం ఎవరిచ్చారు..? శివరాం రాళ్లపాడు ప్రాజెక్టు ను అధికారులు పట్టించుకోకపోతే సీఎం దగ్గరికి పోతాం ధామ అంకయ్యరాళ్లపాడు ప్రాజెక్టు రైతుల ప్రయోజనాలే మా లక్ష్యం కాకుమాను మాధవరావు రాళ్లపాడు ప్రాజెక్టు సంబంధించి చెరువులో చేపలు పట్టేందుకు అధికారికంగా అధికారులు అనుమతులు ఇవ్వనప్పుడు రాలపాడు చెరువులో చేపలు పట్టేందుకు వారు ఎలాంటి హక్కు ఉందని మాజీ ఎమ్మెల్యే దివి శివరాం చేపల మాఫియాకు ఆ ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందని అధికారులను ప్రశ్నించారు. మంగళవారం సిపిఐ బృందంతో ఆయన కలిసి రాళ్ళ పాడు కుడి కాలువ, ఎడమ కాలవ లను సందర్శిస్తూ రాళ్ళ పాడు ప్రాజెక్టు ఆయుకట్టు పరిధిని పొలాలను పరిశీలించారు. రాళ్లపాడు రిజర్వాయర్ అధికారులతో పలు అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాళ్లపాడు చెరువులో చేపలు వాటి అంతటి అవే వచ్చినప్పుడు వాటికి సంబంధించి అధికారం ఒక సొసైటీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని ఆ నిబంధన ఇక్కడ కనిపించడం లేదని అన్నారు అధికారికంగా ఎవరు వేలంపాట వేసిన వారికి హక్కులు కల్పించలేదని అలాంటి సందర్భంలో చేపల మాఫియాను ఎందుకు అధికారులు నాయకులు ప్రోత్సహిస్తున్నారో అర్థం కాని ప్రశ్నగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఒకవేళ సొసైటీ చేపల పెంపకానికి అనుమతి ఉంటే వారికి వచ్చే ఆదాయంలో మూడో వంతు భాగం రాళ్లపాడు రిజర్వాయర్ కు అందించాలని తద్వారా వచ్చిన ఆదాయంతో రాళ్లపాడు రిజర్వాయర్ కి సంబంధించిన అభివృద్ధి పనులు, మరమ్మత్తులు చేసేందుకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. రాళ్లపాడు చెరువులో చేపలు మాఫియా కొనసాగితే పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని దానిని నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని పోయి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఆయన అన్నారు. రాళ్లపాడు చెరువులోని నీటిని చెరువు నుండి ఫిల్టర్ అయ్యి గ్రామంలోని ప్రజలు తాగే నీటి నమూనాలను తీసుకోవడం జరిగిందని వాటిని పరీక్షలు చేయించి తద్వారా కార్యాచరణ రూపొందించుకుంటామని ఆయన అన్నారు. కందుకూరు శాసనసభ్యులతో పాటు ఉదయగిరి శాసనసభ్యులు సైతం ఈ ప్రాజెక్టు విషయంలో చొరవ తీసుకొని రైతులకు మేలు కలిగేలా ఇద్దరు శాసనసభ్యులు చూడాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ రాళ్లపాడు లో తాగునీరు సాగునీరు కు సంబంధించి ప్రజలకు ఉపయోగకరంగా ఉందని వాటిని కలుషితం చేస్తూ చేపలు మాఫియా పెట్రేగిపోతుందని ఆయన దుయపట్టారు. రాళ్లపాడు ప్రాజెక్టు చెరువులో అధికారికంగా చేపలు పెంచేందుకు ఎవరికీ అనుమతులు ఇవ్వలేదని అయితే వారు చాపల పెంపకం పెంచుతూ దర్జాగా డబ్బులు గడుస్తున్నారని వాటిని అరికట్టేందుకు నాయకులు తో పాటు అధికారులు సైతం వెనకడుగు వేస్తున్నారంటే వారికి ఉన్న అండదండలు మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఏది ఏమైనా రాళ్లపాడు చెరువులో చేపల పెంపకం ఉపయోగపడేలా తగ్గించి తద్వారా తాగునీరు, సాగునీరుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాళ్లపాడు ద్వారా వచ్చే నీటిని తాగునీరు తాగునీరుగా ఉపయోగించకుండా ప్రజలకు రైతులకు ఇబ్బంది కలిగించేలా చేపల మాఫియా ఉందని వాటిపై అధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలా జరగకపోతే ప్రజా సంఘాలతో పాటు రైతు సంఘాలు ప్రజలను కలుపుకొని పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని ఆయన హెచ్చరించారు. ఎడమ కాలువ కుడి కాలువ వద్ద జంగిల్ అధికంగా ఉందని వాటిని తొలగించాల్సిన బాధ్యత అధికారులకు ఉన్న చోద్యం చూస్తూ ఉండటం ఎంతవరకు న్యాయమని ఇదే నా ప్రభుత్వానికి రైతులపై ఉన్న మధ్య ప్రేమ అని ఆయన ఎద్దేవా చేశారు. వెంటనే కాలవలు చుట్టూ ఉన్న జంగిల్ ను తొలగించి రైతులకు ఉపయోగకరంగా రాళ్లపాడు చెరువును తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్లపాడు పరిరక్షణ సమితి నాయకులు కాకుమాను మాధవరావు మాట్లాడుతూ రాళ్లపాడు రైతుల ప్రయోజనాల లక్ష్యంగానే ముందుతామని రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తామని అన్నారు కార్యక్రమంలో, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, తోకల వెంకటేశ్వర్లు, వై ఆనందమోహన్, సుధాకర్, సుభాన్, ప్రాజెక్టు ప్రాంత రైతులు పాల్గొన్నారు.

## డక్కన్ బ్రాడ్ బ్యాండ్, ప్రొప్రైటర్ కె.రవికుమార్ ను అభినందించిన ఎంఈఓ




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండలం పోలినేనిపాలెం ఎంపీపీ స్కూల్ నందు శుభదిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులందరికీ హెచ్.ఎం.కె సామియేలు ఆధ్వర్యంలో కందుకూరు డక్కన్ బ్రాడ్ బ్యాండ్ ప్రొప్రైటర్ కె.రవికుమార్ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి- 2 ఏ.మల్లికార్జున పాల్గొని మాట్లాడుతూ రవి తమ దాతృత్వ హృదయంతో ఈ కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రవిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులకు వారి ఉన్నత చదువులకు ఉపయోగపడే విధంగా సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. అనేకమంది



పుట్టినరోజు వేడుకలను ఇతరత్రా వేడుకలకు ఆర్భాటాలకు పోయి ఎంతో ఖర్చు చేస్తారని, అలా ఖర్చు చేసే ప్రతి రూపాయలు పేద విద్యార్థుల సౌకర్యార్థం వినియోగిస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇచ్చిన వారవుతారని ఆయన అన్నారు. విద్యార్థులు సైతం దాతల సహకారంతో బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పెంక్షన్లు పంపిణి



వెంకటగిరి (శుభోదయం న్యూస్ ):వెంకటగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ మున్సపాలిటీ పరిధిలో ని 15 వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పెంక్షన్ ల కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత,మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విదంగా 1వ తేదీనే అర్హులైన వారందిరికి ఇంటింటికి వెళ్లి పెంక్షన్లు అందించాలి అని చెప్పటంతో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికారులతో కలిసి పెంక్షన్లు పంపిణీ చేసారు.అదేవిదంగా ప్రతి నెల 1వ తేదీన 100 % పంపిణి చెయ్యమని చెప్పటంతో అధికారులు తుచా తప్పకుండ ముఖ్యమంత్రి ఆదేశాలను పాటిచటం చాల సంతోషంగా ఉందని,పెంక్షన్లు పంపిణి చేసేటప్పుడు అవ్వ,తాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని తెలియజేసారు.అంతే కాకుండా ప్రతి నెల 1వ తేదీనే 4000 రూ రావటం తో మందులుకి కనీస అవసరాలకు ఎటువంటి ఇబ్బంది లేదు అని చెప్పుకొస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం,జనసేన పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు భక్తుల కోసం ప్రత్యేక వసతులు సుజన చౌదరి



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : అక్టోబర్ 3 నుండి 12 వ తేది వరకు ఇంద్రకీలాద్రిపై నిర్వహించనున్న దసరా ఉత్సవాలపై పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ మంగళవారం మోడల్ గెస్ట్ హౌస్ లో సమీక్ష నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోం శాఖామంత్రి వంగలపూడి అనిత, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, బోండా ఉమామహేశ్వరరావు ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీరాం సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన, ఆలయ ఈవో కేఎస్ రామారావు సంబంధిత అధికారులతో కలిసి దసరా ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సుజన చౌదరి మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి పటిష్టమైన ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. సంబంధిత అధికారులతో ఇప్పటికే పలుమార్లు సమీక్షలను నిర్వహించి ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. అక్టోబర్ 9 వ తేదీన మూల నక్షత్రం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తారని తెలిపారు. ఫసాడా లైటింగ్ ఈసారి ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందన్నారు. 20 కిలోమీటర్ల మేర రోడ్లన్నీ విద్యుత్ దీపాలంకరణలతో కళకళలాడుతాయన్నారు. క్యూలైన్లు అన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం చేశామని ప్రతీ వందడుగులకు అత్యవసర ద్వారాలు అదే విధంగా భక్తుల దాహర్తి తీర్చడానికి వాటర్ బాటిళ్లను పంపిణీ చేస్తామన్నారు. వెయ్యిమంది ఒకేసారి తమ వస్తువులను, చెప్పులను భద్రపరుచుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. ఇక హోల్డింగ్ ఏరియాల వద్ద 200 మంది చొప్పున ఉండేలా ఏర్పాట్లు చేసామన్నారు .. శివాలయం వద్ద నుంచీ తాత్కాలికంగా బయటకు వెళ్ళే మెట్ల మార్గం ఏర్పాటు అదేవిధంగా ఇంద్రకీలాద్రి క్షేత్ర మహిమ తెలిపేలా లేజర్ షో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని ఎమ్మెల్యే సుజనా తెలిపారు. అనంతరం మంత్రులతో కలిసి దుర్గా ఘాట్ లో కృష్ణమ్మకు జలహారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఉదయాన్నే పింఛన్ల పంపిణీ



భట్టిప్రోలు,(శుభోదయం న్యూస్): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రభుత్వ అధికారులతో ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీ చేయటం జరుగుతున్న దని తెలుగుదేశం పార్టీ నాయకులు,శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం మాజీ అధ్యక్షులు లంకోజీ మల్లేశ్వరరావు అన్నారు.వేమూరు మండలం చావలి శివారు కొత్తపాలెం మంగళవారం గ్రామంలో సచివాలయ అధికారులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు,క్రియాశీల సభ్యులతో కలసి వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు, ఒంటరి మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గోపాళం సుబ్బారావు,గోపాలం రామ్ బసవ ప్రసాద్, వెలివల ఉపేంద్ర, లంకోజి శ్రీనివాసరావు, తోట వెంకట సుబ్బారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జి వన్ పి సీ పటేల్ కంపెనీలో స్థానిక నిరుద్యోగ యువతకు 80 శాతం ఉద్యోగాలు

### చొరవ చూపిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



రామగుండం: అక్టోబర్01, (శుభోదయం న్యూస్)ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారి చొరవతో ఆర్ జి వన్ జీఎం లలిత్ కుమార్ గారి సమక్షంలో పీసీ పటేల్ యజమాన్యం తో కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్చలు సఫలం అయ్యింది వారి డిమాండ్లకు అంగీకారం.. గత 13 రోజులుగా పీసీ పటేల్ కంపెనీలో ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ పలు విధాలుగా ఉద్యోగాలు చేస్తూ స్థానికంగా ఉన్నటువంటి నిరుద్యోగ యువకులకు అవకాశాలేకుండా చేయడంతో స్థానిక ఎమ్మెల్యే యుద్ధ ప్రతి ప్రాతికంగా స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ గత 13 రోజులు నుండి బందు చేయడం జరిగింది దానితో యజమాన్యం దిగి వచ్చి పలు డిమాండ్ అంగీకరించారు 1) 80 శాతం స్థానిక యువకులకు ఉద్యోగం అవకాశాలు 2) 13 రోజుల మాస్టారు పని దినాల్లో పరిగణించారు 3) వాల్వో డ్రైవర్లు 5000 రూపాయలు దసరా అడ్వాన్స్ హెల్పర్లకి 2500 4) లాభాల వాటా 5000 రూపాయలు ఎస్సిసిఎల్ 5) ప్రస్తుతం 50 మందికి వెంటనే ఉద్యోగాలు కల్పించడం దశల ధిశలవారీగా మిగతా 200ఉద్యోగాలు కల్పించడం జరుగుతుంది దీనికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు గారికి అలాగే ఎమ్మెల్యే గారికి ధన్యవాదములు ఈ కార్యక్రమంలో సహకరించిన జీఎం లలిత కుమార్ గారికి ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, చుక్కల శ్రీనివాస్, గట్ల రమేష్, భాస్కర్, దీటి బాలరాజు, కిరణ్, దాసరి సాంబమూర్తి, కొప్పుల శంకర్, నాయని ఓదెలు, ఇండ్ల ఓదెలు, కూకట్ల రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు...



దోమ, (శుభోదయం న్యూస్): వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అని రేపటినుండి దసరా సెలవులు ఇవ్వడంతో పాఠశాల ఆఖరి రోజు కాబట్టి విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయుల బృందం అందరూ కలిసి బతుకమ్మ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాండు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించుకోవాలంటున్న ఇంటూరి నాగేశ్వరావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యము మరియు స్వచ్ఛమైన త్రాగునీటి వసతి కల్పించడంతో పాటుగా వీధిలైట్ల నిర్వహణ కొరకు ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించవలసిన బాధ్యత గ్రామపంచాయతీ సర్పంచులకు మరియు కార్యదర్శులకు ఉన్నది.ప్రజల సౌకర్యార్థము గ్రామ పంచాయతీలలో నిర్వహించవలసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం ద్వారా విడుదల చేసిన నిధులు సక్రమంగా ఉపయోగించవలసిన అవసరం కూడా ఉన్నది. కందుకూరు నియోజకవర్గంలో సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు, మండలాల వారీగా పంచాయతీలలో ఉన్న నిధుల లభ్యత వివరములు మరియు గ్రామ పంచాయతీ వారీగా అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించబడిన గ్రామ సభలలో గుర్తించిన పనుల వివరములు తో పాటుగా సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులతో కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నేరుగా మాట్లాడి గ్రామ పంచాయతీలలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా అందరి సమన్వయంతో మరియు ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో. ప్రభుత్వం ద్వారా ప్రతినెల 1వ తేదీన పంపిణీ చేయబడుతున్న సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పూర్తయిన తర్వాత మండలాల వారీగా సమీక్ష నిర్వహించబడునని. ఈ సమీక్ష కార్యక్రమానికి సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు అందరూ హాజరై గ్రామ పంచాయతీలను అభివృద్ధి పరచే దిశగా సహకరించాలని ఆయన కోరారు.

## శ్రీ సాయి హై స్కూల్ నందు ఘనంగా ముందస్తు దసరా శరవన్న రాత్రి ఉత్సవాలు





సిద్ధవటం, అక్టోబర్ 1 (శుభోదయం న్యూస్) : సిద్ధపటం ఎగువపేటలో నీ శ్రీ సాయి హై స్కూల్ నందు ఘనంగా ముందస్తు దసరాసర వర్ణ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి దేవి మాట్లాడుతూ పిల్లలకు దసరా పండుగ విశిష్టతను తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో నవదుర్గ అలంకారంలో అమ్మవారి ప్రతిమలను విద్యార్థులు నవదుర్గాల వేషధారణలను ధరించి చూపరులను ఆకట్టుకున్నారు పాఠశాలలో ఏర్పాటుచేసిన బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

### రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్)



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం (జగన్) అన్నారు. గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో సిద్ధార్థ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ముందుగా బాబా సాహిబ్ అంబేత్కర్ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ మనం పారేసే వ్యర్థ పదార్థాలను మన బాధ్యతగా నిర్దేశించిన ప్రదేశాల్లో పారవేయాలని, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే మనకు ఎటువంటి రోగాలకు వ్యాపించవు అని అన్నారు. స్వచ్ఛతా హి సేవ లో మన వార్డును ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని కోరారు.ఇప్పటికే తిరుములు నగర్ రాష్ట.మరియు



జాతియ్య స్థాయి అవార్డులు పొందారని మన 87 వ వార్డు స్మార్ట్ వార్డు అవ్వాలి అంటె అందరు బాగుసములు అవ్వాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సెక్రెటరీ సత్తిబాబు,జాన్ రమేష్, జోసెఫ్, కడుపుట్ల శ్రీను, దాలయ్య,పాల్, బలిరెడ్డి నాగేశ్వరరావు,గురవయ్య, కళ్యాణ్ చక్రవర్తి, లోవరాజు, ఆశీర్వాదం, త్రినాధ్,మూర్తి, మాటూరి రాము,పరమానందయ్య, విశ్వేశ్వరరావు, తిరుమల నగర అసోసియేషన్, సిద్ధార్థ నగర్ అసోసియేషన్, సానిటరీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమాట ప్రకారం ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ...

### వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను అందిస్తుంది అని రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం జగన్ అన్నారు. ఈ సందర్భంగా 87వ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన యన్టిఆర్ భరోసా పెన్షన్ అన్న మాట ప్రకారం ఒకటో తారీకున లబ్ధిదారులకు సచివాలయం సిబ్బంది మరియు కూటమి నాయకులతో కలిసి సచివాలయల పరిధిలో ఉన్న ప్రాంతాలలో పంపిణి చేపట్టారని అన్నారు.అదేవిదంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జాన్ రమేష్,జోసెఫ్,పాల్, బాల్రెడ్డి నాగేశ్వరరావు, కడుపుట్ల శ్రీను, మాటూరి రాము, గురవయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మన రాష్ట్రం దేశంలోనే ముందంజ



సిద్ధవటం, అక్టోబర్ 1 (శుభోదయం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో మన రాష్ట్ర పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో దేశ చరిత్రలోని ముందంజలో ఉందని వృద్ధులు వికలాంగులు డప్పు వాయిద్య కళాకారులకు దళారీ వ్యవస్థకు మార్పుగా ప్రభుత్వ ఉద్యోగుల నేరుగా వాళ్ళ ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేయడం ఒక సజ్జల మార్పుగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పల వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు మండల పరిధిలోని బొగ్గిడి వారి పల్లి గ్రామపంచాయతీ గంగానగర్ మంగళవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా ఇతర రాష్ట్రాలతో పోటీపడి ముందుకు వెళుతున్న మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన ఎవరు సాటి రారని ఆయన పేర్కొన్నారు ఇటీవల జరిగిన వరదల బీభత్సంలో అతలాకుతలమైన ప్రాంతాలలో కేవలం పది రోజులు ఆ ప్రాంతాలను సుడిగాలి పరిటాల చేసి బాధితులకు అండగా నిలబడి ఆ ధైర్య పడవద్దు మీకు నేనున్నాను భరోసా అని భరోసా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయపడ్డ ఏకైక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఆయన కొని ఆడారు ఆయన మీద నమ్మకంతో రాష్ట్రంలో ఉన్న ప్రజలు ప్రజాప్రతినిధులు వేలకోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చారన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటులో ఉన్నా కూడా చెప్పిన మాట ప్రకారం ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా ఉద్యోగులచే అర్హులైన వారందరికీ పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేస్తున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగు లకు జీతాలు ప్రతి నెల ఒకటవ తేదీ వారి అకౌంట్లో జమవుతున్నాయని గత వైసిపి ప్రభుత్వం లో జీతాల కోసం ఎన్నో ఇబ్బందులు పడేవారున్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సుజాత, అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చెంచయ్య నాయుడు, బాలకృష్ణ గాలి పెద్ద ఓబయ్య, పులి ఓబయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పలుచోట్ల “పొలం పిలుస్తుంది” కార్యక్రమం!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మండలంలోని టీ నాయుడుపాలెం, జయవరం గ్రామాల్లో ‘పొలం పిలుస్తుంది’ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరు మండల వ్యవసాయ శాఖా ధికారి శ్రీమతి జి స్వర్ణలత మాట్లాడుతూ శనగలో విత్తన శుద్ధి పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఉద్యానవన శాఖ అధికారి డాక్టర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ బోర్లలోని నీటిలో లవణాలు సమృద్ధిగా ఉన్నవి లేనివి తెలుసుకోవడానికి నీటి పరీక్షలు జరపాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు డాక్టర్ రమేష్, రామ్మోహన్ రావు తదితరులు వారి సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.

## పల్లెపాలెం లో పుస్తకాల పంపిణీ





భట్టిప్రోలు,(శుభోదయం న్యూస్ ):ఇటీవల కృష్ణ నది వరదల కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కొన్న భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామపంచాయతీ శివారు పల్లెపాలెం గ్రామంలోని విద్యార్థులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేర మంగళవారం పుస్తకాలను పంపిణీ చేశారు.భట్టిప్రోలు ఎంఈఓ ఎన్ దేవరాజ్ మాట్లాడుతూ జిల్లా జడ్జి,గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వై వి ఎస్ బి జి పార్థసారథి, గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి లీలావతి ఆదేశాల మేర,మండల న్యాయ సేవాధికార సంస్థచైర్మన్,రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వరదల్లో పాఠ్య నోట్ పుస్తకాలను సర్వం కోల్పోయిన ఆ గ్రామ విద్యార్థులకు పంపిణీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓలేరు గ్రామ సర్పంచ్ మేరుగ రంగారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎస్వీ నరసింహారావు గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు



భట్టిప్రోలు,(శుభోదయం న్యూస్ ):మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 26వ తేదీన శ్రీ సత్యసాయి సేవా సంస్థల బాలవికాస్ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు మంగళవారం బహుమతులు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరు రామకోటేశ్వరరావు మాట్లాడుతూ “భగవంతుడు ఒక్కడే నా నిజమైన స్నేహితుడు” అనే అంశంపై 7,8,9,10 వ తరగతుల కు చెందిన తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీలలో 162 మంది విద్యార్థులు పాల్గొనగా విజేతలకు ఈరోజు బహుమతులు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, బాల వికాస్ సేవాదళ్ తూనుగుంట్ల శ్రీధర్, భట్టిప్రోలు బాల వికాస్ భజన మండలి కన్వీనర్ మానేపల్లి సుబ్బారావు,దివి రామకృష్ణ,బాల వికాస్ గురువులు ఎం శ్రీ సత్యరత్న,డి లక్ష్మీపార్వతి,సిహెచ్ లక్ష్మీప్రసన్న పాల్గొని విజేతలైన ఏ సుధశ్రీ,కే కావ్య,కే ప్రణీత సాయి, పి సుమంత్,జి రుయానా,పి హరిత,డి మహాలక్ష్మి లకు బహుమతులు అందించి, అభినందనలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

### 108 వాహనంలో కడప రిమ్స్ తరలించిన హైవే పెట్రోలింగ్ పోలీసులు



సిద్ధవటం, అక్టోబర్ 1, (శుభోదయం న్యూస్): కడప చెన్నై జాతీయ రహదారి సిద్ధవటం మండలం కనుమలోపల్లి సమీపంలో ఉన్న నీలకంఠేశ్వర స్వామి టెంపుల్ ఎదురుగా మంగళవారం కడప నుండి తిరుపతికి వెళుతున్న నాన్ స్టాప్ ఏపీఎస్ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు(%ూూ4బచీ%4378) రాజంపేట నుండి కడప ఇందిరా నగర్ వెళుతున్న ఆటోకు (%ూూ39జదీ%9107) తగలడంతో ప్రమాదంలో అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలానికి చెందిన ఆటో డ్రైవర్ రామచంద్రయ్య (42) మరియు ఆటోలో ప్రయాణిస్తూ ఉండిన మహిళ నరసమ్మ(60) స్వల్ప గాయాలు కావడంతో వెంటనే ప్రమాదం జరిగిన స్థలానికి హైవే పెట్రోల్ పోలీస్ సిబ్బంది ప్రథమ చికిత్స కోసం గాయపడిన వ్యక్తులను108 వాహనంలో కడప రిమ్స్ తరలించారు బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి గాయాలు తగలలేదని పోలీస్ సిబ్బంది తెలియజేశారు హైవే రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

## సముద్రతీరంలో “స్వచ్ఛతాహి సేవ 2024”



కావలి, (శుభోదయం న్యూస్) : కావలిమండలం తుమ్మలపెంట సముద్రతీరంలో మంగళవారం నెహ్రూయువకేంద్రం నెల్లూరు, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి, ఆదర్శపాఠశాల ఒట్టూరు, ప్రియదర్శినిమహిళా మండలి కావలివారు సంయుక్తంగా “స్వచ్ఛత హీ సేవ 2024” కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించడంజరిగింది. కార్యక్రమంలోభాగంగా జిల్లాయువజనసర్వీసులశాఖ అధికారి ఏ.మహేంద్ర మాట్లాడుతూ స్వచ్ఛగ్రామాలే లక్ష్యంగా, రాష్ట్రంలోస్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని సెప్టెంబరు 17 నుండి అక్టోబర్ రెండవతేదీవరకు నిర్వహిస్తున్నామన్నారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత, నినాదంతో మెరుగైనపారిశుద్ధ్య సేవలుఅందించడం జరుగుతుందని, అక్టోబర్ 2 గాంధీ జయంతిసందర్భంగా ప్రతి గ్రామపంచాయతీలో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతహి సేవాకార్యక్రమాలు జరుగుతున్నాయని, స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్తయినసందర్భంగా దేశవ్యాప్తంగా గ్రామీణ స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమాలు చేపట్టడంజరిగిందన్నారు.

